# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 05 జనవరి 2025


## వైభవంగా అయ్యప్పస్వామి పడి పూజ

**వాల్మీకిపురం, డిసెంబర్ 04 ప్రభాతవార్త:**

పట్టణంలోని కోనేటివీధిలో వెలసిన శ్రీ శబరిమల అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్పస్వామి పడిపూజ వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవతో కార్యక్రమలను ప్రారంభించి, పంచామృతాభిషేకం, కర్పూర హారతి, భజన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పడి పూజ కార్యక్రమం కన్నులపండువగా సాగింది. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నగరోత్స వం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మల్లయ్యకొండలో మాజీ రాష్ట్రపతి మనవుడు

**కురబలకోట, జనవరి 4 ప్రభాతవార్త :**

కురబలకోట మండలం అంగళ్ళుకు సమీపంలోని మల్లయ్యకొండలో వెలసిన శ్రీ అఖండ మల్లేశ్వరస్వామి ఆలయాన్ని శనివారం మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి మనవుడు టిఎన్.అభిరామిరెడ్డి దంపతులు సందర్శించారు. ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. వీరికి ఆలయకమిటీ ఛైర్మెన్ కాకార్ల క్రిష్ణమూర్తి పూర్ణ కుంభంతో సాదర స్వాగతం పలికారు. అర్చకులచే అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలను అందజేశారు. వారివెంట డిఈ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశ్శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**

**మదనపల్లె, జనవరి 4 ప్రభాతవార్త :**

జిల్లాలో డొక్కా సీతమ్మ, మధ్యాహ్న భోజన పథకం పటిష్టంగా అమలు చేయాలని మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం రాంప్రసాద్‌రెడ్డి ములకలచెరువు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తోందని అధికారులందరూ ఈ పథకంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలను విద్యార్థులకు ఇవ్వాలన్నారు. విద్యార్థులు ఇష్టపడి భోజనం చేసేలా పథకాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని మంత్రి అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఉపాధ్యాయులు పాఠశాలల్లో మంచి పండుగ వాతావరణాన్ని ఏర్పాటు చేసి పిల్లలు బాగా దువుకొని ఉన్నత స్థాయికి ఎదిగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పోషకాహర లోపాన్ని నివారించి బడికి వస్తున్న పిల్లల సంఖ్యను పెంచేందుకు పిల్లల మధ్య సామాజిక బంధాలను మెరుగుపరిచేందుకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేస్తున్నామని ఈ పథకంలో ఎటువంటి సమస్యలు వచ్చినా చర్యలు తప్పవని హెచ్చరించారు. వంట సహాయకులు భోజనానికి ముందు వంటపాత్రలు, గిన్నెలు, గ్లాసులు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులు భోజనం తిన్న తరువాత గిన్నెలు, గ్లాసులు భోజనశాలను శుభ్రపరచాలన్నారు. వంట నిర్వాహకులు వంట నిర్వహణలకు ముందు స్థానం చేసి యూనిఫామ్ ధరించి వంట చేయాలన్నారు. డొక్కా సీతమ్మ, మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు



చేసి జిల్లాకు మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్, తంబళ్ళపల్లె టిడిపి ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త సీడ్ మల్లికార్జుననాయుడు, రాష్ట్ర కార్యదర్శి పర్వీన్‌తాజ్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాయినాథ్, నాయకులు గుత్తికొండ త్యాగరాజు, సురేష్, కెవి.రమణ, రెడ్డప్పరెడ్డి, వైజి.సురేంద్ర, నీలకంఠరెడ్డి, ఎంపిడిఓ హరినారాయణ, తహశీల్దార్ ప్రదీప్, ఎంఈఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరపల్లెలో శాశ్వత నీటి సమస్య పరిష్కారం

**రామాపురం; జనవరి 04, ప్రభాతవార్త**



రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు శనివారం రామాపురం మండలం, కుమ్మరపల్లె గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గ్రామంలో వేసిన బోరుకు నూతన మోటార్ బిగించి స్విచ్ ఆన్ చేసి గ్రామానికి నీటి సరఫరా చేయడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కుమ్మరపల్లి గ్రామంలో చాలా రోజులుగా నీటి సమస్య అధికంగా ఉండేదని దీంతో బోరు వేసి మోటార్ బిగించి నేడు గ్రామానికి నీరు సరఫరా చేయడం జరిగిందన్నారు రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మండలాలలో పర్యటించి నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించాలని వారికి సూచించడం జరిగిందన్నారు. దీంతో నీటి సమస్య ఉన్న గ్రామాలలో ప్రాధాన్యత క్రమంలో బోర్లు వేసి పైప్ లైన్ ద్వారా గ్రామాలకు నీటి సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

**రాయచోటి, జనవరి 04 ప్రభాత వార్త**



విద్యా ప్రమాణాల మెరుగుకు, విద్యార్థులలో సృజనాత్మకతకు నాణ్యమైన భోజనమే పునాది అని జిల్లా సంయుక్త కలకల ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. శనివారం ఉదయం రాయచోటి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత విద్యా శాఖలో పెను మార్పులు వచ్చాయని అందులో భాగమే జూనియర్ కళాశాల విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందివ్వడం అన్నారు. చదువుకునే విద్యార్థులు బాగా చదువుకోవాలంటే నాణ్యమైన భోజనం ఎంతో అవసరమని దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిందని పేర్కొన్నారు. వారంలో ఆరు రోజుల పాటు ఈ భోజన పథకాన్ని అమలు చేస్తున్నామని, అందులో ఐదు రోజులు పాటు మధ్యాహ్నం పూట గుడ్డును విద్యార్థులకు అందజేయబడుతుందని, దానితోపాటు రాగి జావా కూడా అందించబడుతుందని పేర్కొన్నారు. ఈ పథకాన్ని విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉపయోగించుకొని విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ స్వయంగా భోజనాన్ని వడ్డించి, కళాశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి కృష్ణా నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలసదనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



**రాజంపేట అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త**

రాజంపేట పట్టణం ప్రధాన రహదారిలో సుదర్శన్ థియేటర్ వద్ద ఉన్న బాలసదనాన్ని సబ్ కలెక్టర్ నైదియా దేవి శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలతో ముచ్చటించారు. బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం పిల్లలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా స్వీట్లు, పళ్ళు పంపిణీ చేశారు. బాలసదనం వివరాలను సంరక్షకులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను బాగా చూసుకోవాలని తల్లిలా ఆదరించాలని సూచించారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**చాపాడు, జనవరి 04, ప్రభాతవార్త:**



భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తెలిపారు. శనివారం మండలంలోని బద్రిపల్లె గ్రామం నందు సర్పంచ్ గుత్తి మల్లీశ్వరి అధ్యక్షతన ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సుకు కలెక్టర్‌తో పాటు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి, ఆ సమయంలో భూమూలకు సంబంధించిన అభ్యంతరాలను యజమానులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ఒక రైతు యొక్క భూమి సమస్యకు పరిష్కారం జరగాలంటే చుట్టుప్రక్క పొలాల రైతులు సహకరిస్తే రెవెన్యూ అధికారులు సమస్యకు పరిష్కారం చూపగలరన్నారు. అదేవిధంగా రీ సర్వేలో లోపాలు తలెత్తడంతో రైతుల నుంచి సమస్యలు అధికమయ్యాయని వీటిని పరిష్కరించేందుకు యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ఇనాం భూముల చట్టబద్ధతకు మార్గదర్శకాలు జారీ అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సాయి శ్రీ, తహసీల్దార్ రమాకుమారి, డిప్యూటి తహసీల్దార్ కృష్ణారెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ వైస్ చైర్మెన్ గురివిరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేకల బాబు, గుత్తి వీరనారాయణ యాదవ్, హర్ష వర్ధన్ రెడ్డి, జ్ఞానేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పెన్షన్లు మరియు అనారోగ్య పింఛన్ల ధ్రువీకరణ ప్రక్రియ పక్కాగా జరగాలి

**రాయచోటి, జనవరి 4 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వికలాంగుల పింఛన్లు మరియు అనారోగ్య పింఛన్ల ధ్రువీకరణ ప్రక్రియ పక్కాగా జరగాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వికలాంగుల పింఛన్లు మరియు అనారోగ్య పింఛన్ల ధ్రువీకరణ ప్రక్రియపై పిడిడిఆర్డిఏ, వైద్యశాఖ, తదితర అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలో అనారోగ్య మరియు వికలాంగుల పింఛన్ల ధ్రువీకరణ ప్రక్రియ కోసం 12 మందితో కూడిన డాక్టర్ల బృందాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ బృందానికి సహకారం అందించేందుకు డిజిటల్ డిజిటల్ అసిస్టెంట్లను కూడా ఏర్పాటు చేశామన్నారు. మండల ఎంపీడీవోల సహకారంతో పింఛన్ల ధ్రువీకరణ ప్రక్రియ పక్కాగా జరగాలని, గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ధ్రువీకరణ ప్రక్రియ చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. సోమవారం నుండి ధృవీకరణ ప్రక్రియ మొదలవ్వాలని ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ సమావేశంలో పి డి ఆర్ డి ఏ, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ వార్డు సచివాలయం అధికారి, వైద్యశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలుపై విచారణ

**ప్రొద్దుటూరు, జనవరి 4, ప్రభాతవార్త**



ట్యూబెక్టమి ఆపరేషన్ కోసం వచ్చి వైద్యురాలు నిర్లక్ష్యం వల్ల అనారోగ్యం పాలైన బాధిత మహిళ శివలక్ష్మి ఫిర్యాదు మేరకు జిల్లా వైద్యాధికారులు శనివారం స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలో విచారణ చేపట్టారు. శివలక్ష్మి దంపతులు విచారణ చేస్తున్న బృందంకు ఆపరేషన్ తరువాత జరిగిన ఉదంతంపై వివరాలు అందించారు. అయితే ఇదే సందర్భంలో డిశ్చార్జి నుంచి తరువాత ఘటనల వరకు వరుసగా ఎందుకు అపద్దాలు చెప్పారని శివ లక్ష్మి కుటుంబ సభ్యులు డాక్టర్‌ను ఆమె ఛాంబర్‌లో ప్రశ్నించారు. ఈ సందర్భంలో చిన్నపాటి వాగ్వివాదం చోటు చేసుకుంది. ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యురాలుపై జిల్లా వైద్య శాఖ అధికారుల విచారణ నిర్వహించారు. అక్టోబర్ 29 వ తేదీ జిల్లా ఆసుపత్రిలో శివలక్ష్మీ అనే మహిళకుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్నారు.ఆపరేషన్ అనంతరం అనారోగ్యం కావడంతో మరల ఆపరేషన్ చేసిన డాక్టర్‌ను సంప్రదించారు. సమస్య ఏమి లేదని డాక్టర్ చెప్పినా, శివలక్ష్మీ ఆరోగ్యం విషమించడంతో భర్త విశ్వనాథ రెడ్డి ఆమెను ప్రయివేటు ఆసుపత్రికి తీసుక వెళ్లారు. ఆపరేషన్ సమయంలో ప్రేగుకు రద్రం పడిందని ప్రయివేటు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. కాగా హైదరాబాద్‌లో చికిత్స చేయించుకున్న శివలక్ష్మీ జిల్లా వైద్య శాఖ అధికారులకు పిర్యాదు చేయగా, స్పందించిన జిల్లా వైద్యాధికారులు డాక్టర్‌ని విచారించారు. అధికారుల సమక్షంలో డాక్టర్‌ని శివలక్ష్మీ బంధువులు నిలదీశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే సంబంధిత వైద్యురాలుపై కఠిన చర్యలు తీసుకుని గుర్తింపును రద్దు చేయాలని బాధితురాలు డిమాండ్ చేశారు.

## కారుతో సహా ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**పీలేరు జనవరి 04 ః ప్రభాతవార్త**

పీలేరు అటవీ శాఖ సంచారదళ నిఘా విభాగం ఆధ్వర్యంలో జరిగిన దాడుల్లో కారుతో సహా 11 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్టు చేసినట్లు డిఎఫ్ఓ గురు ప్రభాకర్ తెలిపారు. శనివారం స్థానిక సంచారదళ నిఘా విభాగం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో డిఎఫ్ఓ మాట్లాడుతూ శేషాచలం రిజర్వ్ ఫారెస్ట్ నుండి తమిళనాడు రాష్ట్రనికి కారులో ఎర్రచందనం దుంగలు అక్రమ రవాణా జరుగుతూందని తమ కార్యాలయానికి అందిన రహస్య సమాచారం మేరకు తాను తన సిబ్బందితో కలిసి చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం, పులిచెర్ల గ్రామం వద్ద శనివారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తుండగా పులిచెర్ల వైపు నుండి ఓ కారు వేగంగా వచ్చి, వాహనాలు తనిఖీ చేస్తున్న తమను గమనించి మంగళంపేట వైపుకు వారి వాహనం మళ్లించి చీకట్లో పారిపోయే ప్రయత్నం చేశారన్నారు. నిందితుల్లో ఒకరైన తమిళనాడుకు చెందిన ఏ. సతీష్ ను అదుపులోకి తీసుకున్నామని, మరొక నిందితుడు పరారయ్యాడని అన్నారు. సదరు వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 320 కేజీల బరువు గల 11 ఎర్ర చందనం దుంగలు ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. కారుతో సహా ఎర్రచందనం దుంగలు విలువ రూ.16,00,000లు ఉంటుందని అంచనా వేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు డిఎఫ్ఓ చెప్పారు. ఈ దాడిలో తనతోపాటు ఎఫ్ఆర్ఓ, ఎఫ్ఎస్ఓ ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

## ఘనంగా హజరత్ సయ్యద్ షా ఉరుసు మహోత్సవాలు

**సిద్దవటం, జనవరి 4, ప్రభాతవార్త:**

మండలంలోని మాచుపల్లి గ్రామంలో వెలసిన హజరత్ సయ్యద్ షా వలీ గంధం ఉరుసు మహోత్స వాల కార్యక్రమం సందర్భంగా శుక్రవారం గంధోత్స వం మొదలు కొని శనివారం రాత్రి ఉరుసు మహోత్స వం సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులు పెద్దఎత్తున పాల్గొని పూజలు చేశారు. ఆలయ పూజారి సలావుద్దీన్ మాటాడుతూ గంధం ఉరుసు మహోత్స వాలకు ఆర్థికంగా ఉమ్మడి కడప జిల్లా జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ రూ.10వేలు వచ్చిన భక్తులకు మండల ఉపాధ్యక్షులు నారసురెడ్డి శ్రీనివాసులు అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారని వారి కుటుంబాలకు అల్లా అనుగ్రహం ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**వేంపల్లి, జనవరి 4, ప్రభాతవార్త :**



ప్రతి విద్యార్థి చెడు అలవాట్లకు బానిస కాకుండా దూరంగా ఉండాలని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారధి రెడ్డి అన్నారు. శనివారం వేములలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రిన్సిపాల్ రామ సుబ్బయ్య ఆధ్వర్యం లో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని విద్యాభివృద్ధి కూటమి ప్రభుత్వంతో సాధ్యమన్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఇతరత్రా సామాగ్రి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే అన్ని జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అందచేసినట్లు తెలిపారు. అలాగే కళాశాల విద్యాభివృద్ధికి, విద్యార్థుల సంఖ్యను పెంచినందుకు కళాశాల ప్రిన్సిపాల్ రామసుబ్బయ్యను, సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం తహసిల్దార్ ఇంద్రాణి, ఎంపీడీవో మల్లికార్జున రెడ్డి, ఎంఈవో చంద్ర శేఖర్ రావు, జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల ప్రదానోపాధ్యాయుడు నాగిరెడ్డిలు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో పోటీ తత్వం ఉండాలన్నారు. క్రమ శిక్షణతో ప్రతి విద్యార్థి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రవిశంకర్, బాలయ్య, శ్రీను, సుబ్బారాయుడు, భాస్కర, అంజాద్ అలీ, జగన్, కిరణ్మయి, పుల్లయ్య, బాబి, బోధనేతర సిబ్బంది చిన్ని, విజయ్, తదితరులు ఉన్నారు.

## ప్రపంచంలో తరగని ఆస్థి చదువే

**పులివెందుల, జనవరి 4, ప్రభాతవార్త :**

ప్రపంచంలో తరగని ఆస్థి ఏదైనా ఉందంటే అది విద్య మాత్రమేనని, ప్రతి విద్యార్థి విద్యలో రాణించి డిస్టింక్షన్ ఉత్తీర్ణత సాధించాలని పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు.పట్టణం లోని వైయస్ వీఆర్ఎస్ ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో శనివారం ఇంటర్ మీడియట్ విద్యార్థులకు అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పోటీ ప్రపంచం నెలకొని వుందని విద్యార్థులకు ఎటువంటి సమాచారమైనా సులభ పద్ధతిలో పొందే అద్బుత అవకాశం ప్రస్తుత కాలంలో ఉందని కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకొని విద్యలో రాణిస్తూ డిస్టింక్షన్ లో ఉత్తీర్ణత పొందాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బడుగు, బలహీన వర్గాల వారే ఎక్కువమంది ఉంటారని ఆర్థిక ఇబ్బందులతో కనీసం మధ్యాహ్నం భోజన సదుపాయాలు కూడా లేక ఎంతో మంది డ్రాప్ ఔట్ అవుతున్నారని అందుకే కూటమి ప్రభుత్వం ముఖ్యంగా డ్రాప్ ఔట్స్ ను తగ్గించాలి అని ఉద్దేశ్యంతో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరిగింది అన్నారు. 2019 కంటే ముందు రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నం భోజన పథకం అమలులో ఉండేదని జగన్ మోహన్ రెడ్డి సీఎం అయిన తర్వాత పిల్లల కడుపు కొట్టే విధంగా ఆ పథకాన్ని రద్దు చేశాడని అన్నారు. అనేకమంది పిల్లలు మధ్యాహ్న భోజన పథకం లేక ఇబ్బంది పడుతున్నారని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జూనియర్ కళాశాల ను పరిశీలించి ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని జనవరి 4వ తారీఖున ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఎంఈఓ రామానాయుడు, మండల ప్రత్యేక అధికారి ఐసిడిఎస్ కడప జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రాముడు తదితరులు విద్యార్థులకు పలు సూచనలు సలహాలను అందించారు. అంతకు మునుపు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి వంటలను పరిశీలించి విద్యార్థులకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపక బృందం విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



## వాటర్ సిబ్బంది తరచుగా నీటిని క్లోరిన్ టెస్ట్ చేయాలి

**బద్వేలు అర్బన్, జనవరి 4 ( ప్రభాతవార్త):**

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వాటర్ సిబ్బంది తరచుగా నీటిని క్లోరిన్ టెస్ట్ చేయాలనీ, అలాగే ప్రతినెలా ట్యాంకులు శుభ్రం చేయాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి సిబ్బందికి సూచించారు. శనివారం బద్వేల్ పురపాలక సంఘము లోనీ కోట వీధి లో తాగు నీటి సరఫరా ను పర్యవేక్షించారు. నీటిలో క్లోరిన్ శాతాన్ని క్లోరోస్కోప్ తో పరీక్షించారు. కమీషనర్ క్లోరిన్ టెస్టు చేయించి త్రాగునీరు సరఫరా చేయు సిబ్బంది కి పలు సూచనలు చేశారు. నీటి సరఫరా చేయి సిబ్బంది తరచుగా క్లోరిన్ టెస్ట్ చేస్తూ అవసరమైన జాగ్రతలు తీసుకుంటూ ఉండాలన్నారు. శాంపిల్స్ తీసి టెస్ట్ లు చేసినప్పుడు ఎప్పటికప్పుడు రికార్డు నందు నమోదు చేయవలెనన్నారు. నీరు సరఫరా చేయి సిబ్బంది నిత్యం తిరుగుతూ కుళాయిల దగ్గర పైప్ జాయింట్ల దగ్గర నీరు లీకేజీ జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు కూడా అవగాహన కల్పించి నీరు వృధా కాకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. త్రాగు నీరు సర్ఫేస్ వాటర్ కాబట్టి మినరల్స్ లాస్ కావని, అదే క్యాన్ వాటర్ అయితే మినరల్స్ లాస్ అవుతాయని అందుకే క్యా న్ వాటర్ తాగే వారికి ఎక్కువ మందికి చిన్నవయసులోనే మోకాళ్ళ నొప్పులు వస్తున్నాయని అన్నారు. నీటి సరఫరాలో సమస్య ఎక్కడైన ఏర్పడితే కనుగోని తక్షణమే పరిష్కరించాలన్నారు.అక్రమ కుళాయిలు అన్నీ కూడా రెగ్యులర్ డిసెంబర్ చివరి లోపు చేయించాలని చేయించుకొని పక్షంలో కుళాయిలు తొలగించాలని సిబ్బందికి తెలిపారు.నీటి సరఫరా సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో వుండాలన్నారు. ఎక్కడైనా నీటి సరఫరాలో అంతరాయం కలిగితే నేరుగా తమ దృష్టికి తీసుకు రావాలని తెలియజేశారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**గోపవరం, జనవరి 4, ప్రభాత వార్త**

గోపవరం గ్రామ పంచాయతీలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రము నందు గ్రీన్ అంబాసిడర్ గా పనిచేస్తున్న అనకర్ల చిన్న ఓవయ్య డిసెంబర్ 28వ తేదీన గుండెపోటుతో మృతి చెందారు. కాగా వారిది నిరుపేద కుటుంబం అని తెలుసుకున్న గోపవరం సచివాలయంలో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్ సుజాత భర్త హరి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా రెండు మూటల బియ్యము, సరుకులతో పాటు రూ. 8000/ రూపాయల నగదును అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. దీనిపై పలువురు స్పందిస్తూ ఆయన మానవతా దృక్పథాన్ని కొనియాడారు.

## నేడు బుల్లితెర నటీమణులు కడపకు రాక..

**కడప కార్పొరేషన్, జనవరి04 ప్రభాతవార్త:**

నృత్య కళాకారిణి విజయశాంతి బృందంతో పాటుగా బుల్లితెర నటీమణులు శ్రీయుక్త అమూల్యలు కడప శిల్పారామంలో నేడు జరగబోయే సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారని శిల్పారామం పరిపాలన అధికారి పి.శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## వనితా క్లబ్ నూతన కమిటి ఎన్నిక



**బద్వేలు అర్బన్ , జనవరి4, ప్రభాతవార్త :**
2025వ సంవత్సరం వనితా క్లబ్ నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగిందని వనితాక్లబ్ అధ్యక్షురాలు అక్కిశెట్టి జ్యోతిర్మయి, సెక్రటరీ పబ్బతి శ్రీదేవిలు ,వాసవిక్లబ్ అధ ్యక్షులు మేధాహల్ భార్గవ్, సెక్రటరీ పెసల సుధాకర్, ట్రెజరర్ వినోద్‌కుమార్‌లు తెలిపారు. వాసవిక్లబ్‌నూతన అధ్యక్షులుగా చింతకుంట ధన లక్ష్మి, సెక్రటరీగా కొలిశెట్టి సుప్రజ, ట్రెజరర్‌గా ఉరిమి పద్మ నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. ముందుగా వాసవిమాత ఆధ్వర్యంలో ఆర్యవైశ్య వర్_క సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు,మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవితో పాటు పలువురి ఆధ్వర్యంలో 2024లో బాధ్యతలు చేపట్టిన వాసవి, వనితాక్లబ్ సభ్యులు వారు చేపట్టిన వివరాలు తెలియజేస్తూ బ్యానర్, కాలర్‌బెల్, చార్జి షీటు,అందజేస్తూ నూతన కమిటి వారికి బాధ్యతలను అప్పగించారు. 2025వ సంవత్సరం నూతన కమి టిగా ఎన్నుకున్న వాసవి, వనితాక్లబ్ సభ్యులు త్వరలో ప్రమాణస్వీకారం చేయ నున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి,వనితాక్లబ్ సభ్యులు తది తరులు

## టిడిపి పాలనలో ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రజానీకం



**కడప కార్పొరేషన్, జనవరి 4 ప్రభాతవార్త:**
7 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు నష్టాలు, కష్టాలు తప్ప మేలు చేసిందేమీ లేదని కడపలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. కేవలం ఫించన్లు పెంచడం తప్ప పథకాలు ప్రవేశపెట్టలేదన్నారు. శనివారం కడప వైసిపి కార్యక్రమంలో విలేకరులతో పి.రవీంద్రారెడ్డి మాట్లాడుతూ కోట్లు రూపాయలు అప్పు చేశారని, ప్రజలకు మంచి కార్యక్రమం ఒక్కటి చేయలేదని దుయ్యబట్టారు. మరో పథకానికి మంగళం పడేందుకు సిద్ధం అయ్యారన్నారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రైవేట్ పరం చేస్తున్నామని వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రకటించారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య విషయాన్ని పక్కన పెట్టేసి నిర్వీర్యం చేస్తుందన్నారు. తప్పకుండా రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పులి సునీల్ కుమార్, షఫీ, త్యాగరాజు, కిరణ్, షఫీ, అఖిల్ పాల్గొన్నారు.

## రైల్వే బ్రిడ్జి పనులను పరిశీలించిన వైసీపీ నాయకులు

**రైల్వే కోడూరు జనవరి 4 ప్రభాత వార్త**



మండలంలోని కే బుడుగుంటపల్లి పంచాయతీ పరిధిలో జరుగుతున్న రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పనులను శనివారం రైల్వేకోడూరు ఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఈ రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పూర్తి అయితే దాదాపు 14 గ్రామాలకు పైగా సుఖమైన ప్రయాణం చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో బూడిగుంటపల్లి సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్, బండారు మల్లి, బత్తల సుబ్రహ్మణ్యం, రమేష్, నాగేంద్ర, సెట్టిగుంట మైనార్టీ నాయకులు షఫీ, అనంతరాజుపేట మైనార్టీ నాయకుడు ఎస్ ఏ షఫీ, ఉర్లగడ్డ పోడు వైసిపి నాయకులు దమ్ము రఘు, ఓబుల్ రెడ్డి, రాఘవరాజుపురం సర్పంచి ఆర్వి రమణ, దొంతిరెడ్డి రాజారెడ్డి పాల్గొన్నారు.

## కాలేజీ విద్యార్థులకు భోజన సదుపాయం

**రైల్వే కోడూరు జనవరి 4 ప్రభాత వార్త:**



మండలంలోని కే బుడిగుంటపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషదాయకమని రాష్ట్ర ఖాది గ్రామీణ పరిశ్రమల శాఖ చైర్మన్ కస్తూరి కోటేశ్వర చౌదరి అన్నారు. శనివారం జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి చదువుకొనే కళాశాల విద్యార్థులకు ఈ పథకం ఎంతో సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేకే చౌదరి కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం ఉమ్మడి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆదిత్య కళాశాలలో ఐఐసి నిపుణుల చర్చావేధిక

**మదనపల్లె, జనవరి 4 ప్రభాతవార్త :**



పట్టణ సమీపంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఐఐసి నిపుణుల చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్(ఐఐసి) సహకారంతో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఇన్నోవేషన్ దెవలప్‌మెంటు, టెక్నాలజీ రెడినెస్ లెవల్(టీఆర్ఎల్) ల్యాబ్ టెక్నాలజీస్ అండ్ టెక్ బదిలీ యొక్క వాణిజ్జీకరణపై నిపుణులు చర్చలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 350మంది ఈసిఈ, సిఎస్ఈ, సిఎస్ఈ-11, డిఎస్ మూడవ సంవత్సర విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ ఐడియా జనరేషన్, డిజైన్, ప్రోటోటైపింగ్, టెస్టింగ్, వాలిడేషన్, ఇంటరేషన్, టైపినింగ్, ఇంప్లిమేంటెషన్, స్కేనింగ్‌పై దృష్టి సారించే ఆవిష్కరణల అభివృద్ధి ప్రకియపై వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్బబాబు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహమ్మద్‌షఫి, హెచ్ఒడిలు, ప్యాకల్టీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మేథో సంపత్తి హక్కులకు చట్టబద్దత

**కురబలకోట, జనవరి 4 ప్రభాతవార్త :**
మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఆర్అండ్‌డి విభాగం వారు మేథో సంపత్తి హక్కులపై వర్క్‌షాపును నిర్వహించారు. న్యూఢిల్లీకి చెందిన ఐపిఆర్ అసిస్టెంట్ డైరెక్టర్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ మేథోసంపత్తి అనేది మనిషి తెలివితేటలకు సంబంధించిన ఆస్తిగా బావిస్తారని వీటిపై లభించే హక్కులకు చట్టపరమైన రక్షణ కల్పిస్తుందని తెలిపారు. మేథస్సు తెలివితేటల ద్వారా మనుష్యులు సృష్టించిన వస్తువులు ఇతర హక్కులుగా భావించాలని తెలిపారు. మనదేశంలో మేథో సంపత్తి హక్కులు కాఫీరైట్, పేటెంట్లు, ట్రేడ్‌మార్కులు వంటివిని ఆయన తెలిపారు. పలు దేశాల చట్టాల్లో మేథోసంపతి హక్కులను చేర్చారని ఆయన తెలిపారు.వీటికి న్యాయ వ్యవస్థలో కూడా ప్రత్యేకమైన గుర్తింపు ఉందని తెలిపారు. ఈ వర్క్‌షాపులో జయ ఐపి వ్యవస్థాపకులు స్వర్ణోత్సవ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తులసీరామ్‌నాయుడు, అసోసియేట్ డీన్ డాక్టర్ శివయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పై విచారణ

**కలకడ, జనవరి 04 ప్రభాతవార్త ః**



మండలంలోని ఏనుగొండ పాలెం పంచాయతీ,బండమీద పల్లె ఎస్సీ కాలనీ వాసి యాకల రెడ్డప్పపై ఇదే గ్రామానికి చెందిన మహేష్ నాయుడు, వీరాంజనేయులు నాయుడు, ప్రసాద్ నాయుడు అనే వ్యక్తులు ఈనెల 17వ తేదీన కులం పేరుతో దూషించి దాడి చేయడంతో ఈ నెల 19వ పై తెలిపిన ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కావడంతో, నేడు రాయచోటి డిఎస్పి కృష్ణ మోహన్ ఎనుగొండపాలెం పంచాయతీ, దిగువ పాల్యం లో బాధితుడు రెడ్డప్ప పై దాడి జరిగిన ప్రదేశాన్ని సందర్శించి బాధితుడు రెడ్డప్ప కుటుంబాన్ని పరామర్శించి దాడి జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకొని అదేవిధంగా ఈ కేసులో ఉన్న సాక్షులను విచారించారు.బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా తమ సహాయ సహకారాలు అందించి న్యాయం చేస్తామని తెలియజేశారు. వారి వెంట కలకడ ఎస్సై రామాంజనేయులు,జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, భారతీయ అంబేద్కర్ సేన జిల్లా నాయకులు ముల్లంగి కృష్ణయ్య ఎస్సీ సంఘ నాయకులు గుండ్లూరు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**కలకడ జనవరి 04 ప్రభాతవార్త ః**



డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని మండల తెలుగు యువత అధ్యక్షులు తారకేశ్వర్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖమంత్రి నారా లోకేష్ , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలియజేసినట్లు తెలిపారు.కలకడ జూనియర్ కాలేజీలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ జయభారతి గారు, వైస్ ప్రిన్సిపాల్ రమణయ్య గారు,కలకడ మండలం ఎంపీడీవో అబ్దుల్ రహీమ్ మరియు కలకడ మండలం తెలుగుదేశం నాయకులు బరకం శ్రీనివాసులు రెడ్డి , తెలుగుయువత అధ్యక్షులు ఇంజేటి తారకేశ్వర్, బిజెపి నాయకులు శ్రీనివాస రెడ్డి, రిటైర్ హెడ్ మాస్టర్ రెడ్డిశేఖర్ ఈ సందర్భంగా, ఎంపీడీవో, ప్రిన్సిపాల్ , వైస్ ప్రిన్సిపాల్, తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తోందని అందరూ ఈ పథకంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

## జిల్లా వైసిపి ఆర్గనైజర్ గా చెవ్వు శ్రీనివాసులు రెడ్డి.

**చిట్వేలి, జనవరి 4,ప్రభాతవార్త.**
మండలం వైసీపీ కన్వీనర్ గా కొనసాగుతున్న చెవ్వు శ్రీనివాసులు రెడ్డికి అన్నమయ్య జిల్లా వైసీపీ అడిషనల్ కోఆర్డినేటర్ (ఆర్గనైజర్ )గా అవకాశం లభించింది. శనివారం తాను మాట్లాడుతూ పార్టీలో తన సేవలను గుర్తించి, కీలక పదవిని ఇచ్చిన పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి, స్థానిక ఎంపీ మిధున్ రెడ్డికి, మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన శక్తి మేరకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెవ్వు శ్రీనివాసరెడ్డి తెలియపరిచారు.సామాజిక మద్యమంలో పార్టీ శ్రేణుల నుంచి పెద్ద ఎత్తున అభినందనలు చేకూరాయి.స్థానిక నాయకులు దేవరాజు మరియు కనకరాజు లకు ఈపదవుల్లో చోటు లభించినట్లు సమాచారం.

### ఇంటర్ విద్యను బలోపేతం చేయడం కోసమే డొక్కా సీతమ్మ పథకం

**కె.వి పల్లి, జనవరి 04 ప్రభాతవార్త ః**



ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేయడానికి, హాజరు, ఫలితాలను మెరుగుపరచడానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 1,48,419 మంది విద్యార్థుల కోసం ఖిడొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంఖి పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా స్థానిక ఏపీ ఆదర్శ పాఠశాల కె.వి పల్లి లో ఇంటర్మీడియట్ చదువుతున్నటువంటి 102 మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ రెడ్డి భాషా గారు విద్యార్థులకు భోజనాన్ని వడ్డించడం ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో తృతీయ స్థానం



**మైదుకూరు, జనవరి 04, ప్రభాతవార్త:**
కడప నగరంలోని నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్ లో డిప్యూటీ డి.ఈ.ఓ రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో,జిల్లా సైన్స్ అధికారి ఎబినేజర్ ఇమ్మానుయేల్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంలో మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఉపాధ్యాయ విభాగంలో జిల్లా స్థాయి నుండి తృతీయ స్థానాన్ని సాధించడం జరిగింది.జిల్లాలో ఉన్న 36 మండలాల నుంచి వ్యక్తిగత,గ్రూపు మరియు ఉపాధ్యాయ విభాగాల్లో ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మైదుకూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల తృతీయ స్థానాన్ని సాధించడం పట్ల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోశెట్టి రామ్మోహన్,మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు నిర్మాణానికి పునాదులు కావాలని సృజనాత్మక ఆలోచన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మీసాల. మునెయ్య, సూర్యనారాయణ రెడ్డి, ఆనందరావు,పద్మనాభయ్య,విద్యావతి,జెర్రి గురు మోహన్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీటిలో మునిగి వ్యక్తి మృతి

**పులివెందుల, జనవరి 4, ప్రభాతవార్త :**
పులివెందుల పట్టణంలోని రోటరీ పురం ప్రాంతంలో ఉన్న వంకలో నీట మునిగి ముస్తఫా (70) అనే వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే జెండామాను వీధికి చెందిన ఒక వ్యక్తి వద్ద సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం పట్నం గ్రామానికి చెందిన ముస్తఫా గత కొంతకాలంగా పశువుల కాపరి గా పని చేసేవాడు. రోజువారి కార్యక్రమంలో భాగంగా పశువులను మేపుకుంటూ సమీపంలోని రోటరీ పురం వంక వద్దకు తోలుకొని వెళ్ళాడు. పశువులు వంకలోకి దిగడంతో వాటిని బయటకు తోలేందుకు నీటిలోకి దిగిన ముస్తఫా ఊపిరాడక నీట మునిగి మృతి చెందాడు. మృతదేహాన్ని బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## జీవోలు తెలుగులో అందుబాటులోకి తేవాలన్న నిర్ణయం హర్షణీయం.

**వేంపల్లి, జనవరి 4, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు ,అనగా జీవోలు ఇకపై ఇంగ్లీష్‌తో పాటు తెలుగు లో కూడా అందుబాటు లోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎం.తులసి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం వేంపల్లి లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆంధ్ర ప్రదేశ్ దేశం లోనే తొలి భాషాప్రయుక్త రాష్ట్రం అన్నారు. ఇక్కడ 90 శాతం పైగా ప్రజలు తెలుగులో మాట్లాడుతారని తెలిపారు. అటువంటి రాష్ట్రంలో ప్రభుత్వ జీవోలు ఇంతవరకు తెలుగులో అందుబాటులో లేకపోవడం శోచనీయం. పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ గత వైకాపా ప్రభుత్వం జారీ చేసిన జీవో 85 ను చంద్రబాబు ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలన్నారు. పాఠశాల విద్యలో తెలుగు, ఇంగ్లీషు రెండు మాధ్యమాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఏ మాధ్యమంలో చదవాలన్నది విద్యార్థి, తల్లిదండ్రుల ఇష్టా ఇష్టాల కు వదిలిపెట్టాలన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం



**కాశినాయన, జనవరి 4 ప్రభాతవార్త**
డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం నియోజకవర్గంలోని పోరుమామిళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆయన విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సీపీ నాయకులు జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సి. భాష, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, ఉప సర్పంచ్ రుద్రవరం ప్రసాద్, రవిచంద్ర రెడ్డి, ఎంపీటీసీ చెంద్రాయుడు, షేక్ మస్తాన్, నారాయణరెడ్డి, గంగయ్య, కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## పేద విద్యార్థుల విద్యాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**పీలేరు జనవరి 04 ప్రభాతవార్త ః**



ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకుంటున్న పేద విద్యార్థుల కడుపు నింపడంతో పాటు వారి విద్యాభివృద్ధికి పాటుపడడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పీలేరు మండల విద్యాశాఖ అధికారులు వై. లోకేశ్వర్ రెడ్డి, పద్మావతమ్మ, ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు వై. వెంకట రెడ్డి, రెడ్డప్ప తెలిపారు. శనివారం పీలేరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక బాలుర, బాలికల రెండు జూనియర్ కళాశాలల్లోనూ 514 మంది విద్యార్థులకు ఇస్కాన్ సంస్థ ద్వారా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఇంటర్మీడియట్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీజీ నటరాజన్, సిఆర్పి మురళీధర్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం

**తొండూరు, జనవరి 4, ప్రభాతవార్త :**
తొండూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శనివారం మధ్యాహ్నము రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకమును ప్రారంభించారు. ఈ పథకం ద్వారా జూనియర్ కళాశాలలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా వారి ఆకలి తీర్చేందుకు ఉపయోగపడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తొండూరు మండలం టిడిపి నాయకుడు శివ మోహన్ రెడ్డి మరియు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఎస్ మధుసూదన్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ సాయి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రారంభించారు. దీనిద్వారా విద్యార్థినీ విద్యార్థులకు డొక్కా సీతమ్మ ఎందరికో తన వంతు సహాయంగా భోజనము పెట్టి ఆకలి తీర్చేదని ఈ పథకానికి ఆ పేరు పెట్టి విద్యార్థులకు భోజనం అందించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## గ్రామజ్యోతి సొసైటిచే అభినందన సభ

**మదనపల్లె, జనవరి 4 ప్రభాతవార్త :**




గ్రామజ్యోతిసొసైటి దిమూమెంట్ ఇండియా ఏ-21 వారి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఓ ప్రైవేటు హోటల్‌లో ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏడిజే అబ్రహం పాల్గొన్నారు. గత అక్టోబర్ 19న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడిన వాక్‌ఫర్‌ఫ్రీడం శాంతియుత ఉద్యమంలో భాగంగా మూమెంట్ ఇండియా ముంబైవారి సౌజన్యంతో మదనపల్లెలో కూడా ర్యాలీ నిర్వహించడం జరిగిందని గ్రామజ్యోతి సొసైటి అధ్యక్షురాలు సుబద్ర తెలిపారు. ఈ సొసైటి ద్వారా దేశంలోని ఏడు రాష్ట్రాల్లో 52 ప్రదేశాల్లో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. అభినందన సభలో అందరిని సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిటి కళాశాల మాజీ కరస్పాండెంట్ వైఎస్.మునిరత్నం, వివిధ ప్రాంతాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌లో కొక్కొరోకో...

**రామసముద్రం, జనవరి 4 ప్రభాతవార్త :**
రామసముద్రం మండల పరిధిలోని మానేవారిపల్లె మామిడితోటలో శనివారం కోడి పందేలను నిర్వహిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం తెలుసుకొన్న ఎస్ఐ వెంకటసుబ్బయ్య తన సిబ్బందితో కలసి మెరుపుదాడిచేవారు. ఈ దాడుల్లో 11మంది కోడిపందెంరాయుళ్ళతో పాటు రెండు కోడిపుంజులు, రూ.9260లు సీజ్ చేసినట్లు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. దీంతో పోలీస్‌స్టేషన్ అంతా కోళ్ళు అరుపులతో కొక్కొరోకో అంటూ వినిపిస్తున్నాయి.

## మధ్యాహ్న భోజనం ప్రారంభోత్సవం

**రామసముద్రం, జనవరి 4 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంను ఎంపిడిఓ భాను ప్రసాద్, ఎంఈఓ హేమలతలు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల టిడిపి అధ్యక్షులు విజయకుమార్‌గౌడ్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం కార్యక్రమం ప్రారంభించడం ద్వారావిద్యార్థులకు పౌష్టికాహారం అందుతుందని కూటమి ప్రభుత్వం విద్యార్థులు కోసం చేపట్టిన కార్యక్రమాలు అద్భుతమైనవి అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రూపేష్‌రెడ్డి, క్రిష్ణప్ప, రామిరెడ్డి, జనసేన సూరి, సుబ్రమణ్యంనాయుడు, రమేష్, అధికారులు గౌస్‌బాషా, ఆంజినేయులు, చిట్టిబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలి

**కురబలకోట, జనవరి 4 ప్రభాతవార్త :**
విద్యార్థులు కార్పోరేట్‌కు దీటుగా నైపుణ్యాలను పెంచుకుంటే ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని విశ్వం విద్యాసంస్థల అధినేత ఎం.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబిఏ, ఎంసిఏ విద్యార్థులకు ప్రెషర్స్‌డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు ఇష్టపడి,కష్టపడి విద్యను అభ్యసించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంబిఏ హెచ్ఓడి డాక్టర్ మీనాజ్, డాక్టర్ పాల్‌భరత్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది అందుబాటులో ఉండండి

**సిద్దవటం, జనవరి 4, ప్రభాతవార్త:**
మండలంలోని మాధవరం ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో డా.శివకుమార్ శనివారం మాట్లాడుతూ పెద్దపల్లి, ఉప్పరపల్లి, బొగ్గుడి వారిపల్లి, ఆరోగ్య ఉపకేంద్రాలలో ఆయా గ్రామాల్లో సీజన్ వ్యాధులు దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ఆరోగ్య ఉప కేంద్రాలలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మిడ్ లెవెల్ హెల్త్ వర్కర్లు అందుబాటులో సమయపాలన దిశగా విధులు నిర్వహించి తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని గ్రామాల్లో ప్రజలకు విష జ్వరాలు రాకుండా అపరిశుభ్రత ఉన్న ప్రాంతాల్లో అబిట్ ద్రావణాన్ని పిచికారి చేయాలని ఆయన తెలిపారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు.

## విద్యార్థులకు రక్త నిర్ధారణ పరీక్షలు

**కమలాపురం, జనవరి 4, ప్రభాతవార్త:**




సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ, పీజీ (స్వయం ప్రతిపత్తి) కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వల్లూరులోని ఏపీ మోడల్ స్కూలు అండ్ జూనియర్ కళాశాలలో రక్త నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో పదో తరగతి మరియు ఇంటర్ విద్యార్థులకు మొత్తం 185 మంది విద్యార్థులకు రక్త నిర్ధారణ పరీక్షలను చేయడం జరిగింది. ఈ వారం వల్లూరులోని ఏపీ మోడల్ స్కూలును ఎంపిక చేసుకొని ఆ విద్యార్థులకు రక్త నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగిందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఎం.లక్ష్మయ్య తెలిపారు. ఇందులో ఎన్ఎస్ఎస్ 2వ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ సి.అయ్యవారు, బాటనీ శాఖాధిపతి, హెచ్ఎండీ హనీఫ్, జువాలజీ శాఖాధిపతి జ్యోతిర్మయి, రసాయన శాస్త్ర విభాగాధిపతి వెంకటలక్ష్మి, బీజెడ్‌సీ విద్యార్థులు మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయశాఖ సిబ్బందికి సమీక్ష సమావేశం

**కమలాపురం, జనవరి 4, ప్రభాతవార్త:**



డివిజన్ పరిధిలోని వ్యవసాయ సంచాలకులు కార్యాలయం కమలాపురంలో నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి మాట్లాడుతూ రబీలో సాగు చేసిన పంటలకు ఈ పంట నమోదు మరియు ఈకేవైసీని తప్పనిసరిగా చేయాలని వ్యవసాయ శాఖ సిబ్బందికి తెలిపారు. ఖరీఫ్‌లో సాగు చేసిన కంది పంటలను ప్రొక్యూర్‌మెంట్ కోసం సీఎం యాప్ నందు రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మండల వ్యవసాయ అధికారులు సరస్వతి, శ్యాంబాబు, శ్రీకాంత్‌రెడ్డి, జ్యోతి, కమలాపురం డివిజన్ గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధిలో కమిటీ సభ్యుల పాత్ర కీలకం

**కలికిరి, జనవరి 4, ప్రభాతవార్త:**



పాఠశాలల అభివృద్ధిలో పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యుల పాత్ర కీలకమని మర్రికుంటపల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అన్నారు. శనివారం మర్రికుంటపల్లె పంచాయతీ, గజ్జలవాండ్లపల్లె ఉర్దూ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఖలందర్ బాషా ఆధ్వర్యంలో కమిటీ సభ్యులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక సంఖ్యలో నిధులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సాఫిర్ రహమాన్, పాఠశాల కమిటీ చైర్మన్ జాకీర్ హుసేన్, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం జరిగిన శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈవో కరీముల్లా పర్యవేక్షించి కమిటీ సభ్యులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.

## సిమెంటు రోడ్డుకు నిధులు మంజూరు

**కలికిరి, జనవరి 4, ప్రభాతవార్త:**
కలికిరి మండలంలోని కలికిరి పంచాయతీ గుండ్లూరు, మర్రికుంటపల్లె, పత్తేగడ గ్రామపంచాయతీలలో సిమెంటు రోడ్ల నిర్మాణానికి రూ.60లక్షలు నిధులు మెటీరియల్ కాంపోనెంట్ ఆఫ్ ఎంజీ ఎనాజీఎస్ కార్యక్రమం కింద నిధులు మంజూరు చేసినట్లు ఎంపీడీవో భానుమూర్తిరావు తెలిపారు. అదే విధంగా జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా గ్రామాలలో రక్షిత మంచినీటి బోరుకు రూ41.40లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధుల ద్వారా గ్రామాలలో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## లూయిస్ బ్రెయిలీ 216వ జన్మదిన వేడుకలు

**జమ్మలమడుగు, జనవరి 4, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు పట్టణంలోని ఈడిగపేట జడ్పీ హైస్కూల్‌లో శనివారం లూయిస్ బ్రెయిలీ 216వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అనురాధ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అంధుల కోసం 6 చుక్కలు లిపిని రూపొందించి వారి పాలిట దేవుడయ్యారని కొనియాడారు. అనంతరం ఇదే పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు అంధ ఉపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ బాల్యంలోనే తన రెండు కళ్లను పోగొట్టుకొని అంధుడయ్యాడని కానీ తాను చదువుకోవాలని ప్రగాఢ సంకల్పంతో ప్రపంచంలోనే అంధులందరూ చదువుకోవాలని వారి కోసం ఆరు చుక్కల బ్రెయిలీ లిపిని రూపొందించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి పాలన కల్పించాలి

**పెండ్లిమర్రి, జనవరి 4, ప్రభాతవార్త:**



దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి పాలన కల్పించాలని హైందవ శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేసేందుకు మండలంలోని హిందూ హైందవ సోదరులు విజయబేరి మోగించి కదిలారు. భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో పెండ్లిమర్రి నుంచి అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.

## భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

**దువ్వూరు, జనవరి 04, ప్రభాతవార్త:**
రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తహసీల్దార్ ఇక్బాల్ బాష అన్నారు. శనివారం మండల పరిధిలోని అన్నపుసాత్ర పల్లె గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై 4అర్జీలు వచ్చాయని వచ్చిన ప్రతి అర్జీని ఆన్‌లైన్ చేసి గడువు లోపు పరిష్కరిస్తామన్నారు. అన్నపుసాత్ర పల్లెలో వివిధ సమస్యలపై 4 ధరఖాస్తులు రాగా వాటిపై సంబంధిత వీఆర్వోను నివేదిక ఇవ్వవలసిందిగా ఆదేశించామన్నారు. ఈ సదస్సులో డిప్యూటి తహసీల్దార్ కరీముల్లా, ఆర్ఐ జాన్సన్, సర్వేయర్ పద్మావతిలు పాల్గొన్నారు.

## విహారంలో విషాదం.

**రైల్వే కోడూరు జనవరి 4 ప్రభాత వార్త:**
రైల్వే కోడూరు మండల పరిధిలోని వాగేటి కోన పరిసర ప్రాంతాలలో ఉన్న అందాలను చూసేందుకు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నుండి ఆరుగురు బీటెక్ విద్యార్థులు అటవీ పరిసర ప్రాంతాలను చూసేందుకు విహారయాత్రగా రాగా అక్కడ కొన్ని అనుకోని సంఘటనలు ఎదురు కావడంతో ఒక విద్యార్థి నీటి కొలను లో మునిగి మృతి చెందినట్లు పోలీసుల ద్వారా సమాచారం తెలిసింది. అయితే తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి చెందిన ఆరుగురు విద్యార్థులు శేషాచలం అడవులను చూడాలనే ఉద్దేశంతో ఉల్లాసంగా బయలుదేరి అటవీ ప్రాంతంలో సంచరించి దారి తప్పిపోయిన సందర్భంలో తిరిగి వారి చేరిన ప్రాంతానికి రావడానికి ప్రయత్నంలో ఒక విద్యార్థి సాయి దత్త 26 ఈతరాని కారణంగా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ సమాచారం పోలీసుల ద్వారా అటవీశాఖ అధికారులకు తెలియడంతో హుటాహుటిన ఆ ప్రాంతానికి చేరుకొని అటవీ శాఖ అధికారులు గాలింపు చర్యలు చేపట్టి ఎట్టకేలకు అడవిలో తప్పిపోయిన విద్యార్థులను గండం నుంచి తప్పించారు. అయితే హుషారుగా వచ్చిన ఆరుగురు విద్యార్థులలో సాయి దత్త మృతి చెందడం అత్యంత బాధాకరమని తోటి విద్యార్థులు కన్నీటి పర్యవంతమయ్యారు.



## అత్యంత వైభవంగా శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం

సుండుపల్లి, జనవరి04,ప్రభాతవార్త:



మండల కేంద్రం నందు విరూపాక్ష ఆలయమునందు శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగినది. ఈ కళ్యాణాన్నివేద పండితులు ఎంతో వైభవంగా మంత్రోచ్చారణలతో కనులు విందుగా జరిపించారు. ఈ కార్యక్రమంలో గోవింద మాలాధారులు, అయ్యప్ప మాలధారులు ప్రజలు విరివిగా పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమానికి మండల నలుమూలల నుంచి భక్తులు పాల్గొన్నారు. తదనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాద వితరణను ఏర్పాటు చేశారు. సాయంత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి సమేతంగా ఊరేగించనున్నారు.

## పట్టణ సుందరీకరణ పనులకు శ్రీకారం

మైదుకూరు, జనవరి 04, ప్రభాతవార్త:



నియోజకవర్గ ఎమ్మెల్యే మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపిస్తూ నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తూ పట్టణ అభివృద్ధిపై కలెక్టర్‌తో పలుమార్లు చర్చిస్తూ ప్రత్యేక నిధుల కోసం కృషి చేస్తున్నారు. పట్టణ సుందీకరణలో భాగంగా రాయలసీమకు ప్రధాన కూడలి అయిన పట్టణ నాలుగు రోడ్ల సెంటర్లో జాతీయ జెండా, హైమాస్ లైట్లు, శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఈనెల 15వ తేదీన ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించడానికి పట్టణ టిడిపి నాయకుడు ఏ.పి.రవీంద్ర పనులు చేస్తున్నారు. అంతేకాకుండా పాలిటెక్నిక్ కాలేజీ,డిగ్రీ కాలేజీ, నంద్యాల రోడ్డు అనుకుంటలో బాలికల హైస్కూల్, విద్యార్థుల విద్యపై ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని పట్టణ ప్రజలు విద్యార్థులు, తల్లిదండ్రులు,కోరుకుంటున్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాన భోజనం పథకం ప్రారంభం

పెనగలూరు, జనవరి04, ప్రభాత వార్త:



మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో డొక్కా సీతమ్మ మధ్యాన భోజనం పథకాన్ని మండల విద్యాశాఖాధికారి సుబ్బారాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మధ్యాన భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం మంచి పరిణామమని ఈ ఆలోచనకి పునాదులు వేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను, ఈ పథకాన్ని అమలులోకి తీసుకురావడానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబును, విద్యాశాకామాత్యులు నారాలోకేష్‌ను మనమంతా అభినందించాలని, ఈ కార్యక్రమంలో జనసేన యువ నాయకులు నవీన్ రాజ్, అగ్రికల్చర్ ఆఫీసర్ సుబ్రమణ్యం, ఇన్చార్జి హెడ్ మాస్టర్ వెంకటసుబ్బయ్య, సీనియర్ టీచర్ ఎల్లయ్య, సర్పంచ్ ఎల్లమ్మ, విశ్రాంత పీటీ టీచర్ భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసులరెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, వంటసిబ్బంది పాల్గొన్నారు.

## నేడు వేమన శతక పద్య పోటీలు

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త :

వేమన సేవా సమితి ఆధ్వర్యంలో జనవరి 5వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రొద్దుటూరు అనిబిసెంట్ పురపాలక ఉన్నత పాఠశాల ఆవరణంలోని పుట్టపర్తి నారాయణాచార్యులు పురపాలక శాఖ గ్రంథాలయమునందు ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వేమన శతక పద్య పఠనము, వేమన చిత్రం చిత్రలేఖనము ఆధునిక సమాజంలో వేమన సాహిత్యం ప్రభావం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించబడునని వేమన సేవాసమితి అధ్యక్షుడు మురుకుటి సూర్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గజ్జల వెంకటేశ్వర రెడ్డి, జివిన్ సాయికుమార్, ఉపాధ్యక్షుడు అంకాల కొండయ్య, కెవి విజయ మోహన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. 3,4,5 తరగతుల విద్యార్థులకు పద్య పఠనం పోటీలు రెండు పద్యములు తాత్పర్యముతో సహా 6,7,8 తరగతుల విద్యార్థులకు వేమన చిత్రం చిత్రలేఖనం పోటీలు 9,10 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించబడునని ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యులకు, ఉపాధ్యాయులకు వేమన సేవా సమితి పక్షాన విన్నవించునదేమనగా ప్రతి పాఠశాల నుండి ఒక్కో విభాగమునకు ఒక్క విద్యార్థిని మాత్రమే పోటీకి పంపవలసినదిగా కోరుచున్నామన్నారు.చిత్రలేఖనం పోటీలో పాల్గొనే విద్యార్థులు ఎవరి రంగులు వారే తెచ్చుకోవాలని, డ్రాయింగ్ పేపర్లు వ్యాసరచనకు తెల్లకాగితములు నిర్వాహకులే ఏర్పాటు చేస్తారని ఎటువంటి పేపర్లు విద్యార్థులు తెచ్చుకొనవసరం లేదని పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ఆకర్షణీయమైన ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేయబడునని విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

## అనారోగ్యంతో మరణించిన వ్యక్తికి అంత్యక్రియలు

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:



స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న బత్తల అంకయ్య(48) అనారోగ్యం చేత చనిపోవడంతో అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మేఐహెల్ప్యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహాన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శనివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా కృప అగ్నిశరూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టీ వెం కట లక్ష్మమ్మ, సుమన్‌బాబు, శ్రీరామ్, రమేష్, సురేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



తంబళ్లపల్లె జనవరి 4 ప్రభాతవార్త ః

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి సూచించారు. శనివారం స్థానిక జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, ఎంఈఓలు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, కాలేజీ ఇంచార్జ్ ప్రిన్సిపల్ వెంకట్రాముడు, ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలేజీలోని వంద మంది విద్యార్థులకు అధికారులు భోజనం వండించి భోజనం మెనూ ప్రకారం పరిశుభ్రత పాటించి రుచిగా, సుచిగా ఉండేలా చూడాలని కుకింగ్ కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు, కళాశాల చైర్మన్ రెడ్డి శేఖర్ రెడ్డి, అధ్యాపక బృందం, సీఆర్పీ సుధాకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

తంబళ్లపల్లె జనవరి 4 ప్రభాతవార్త ః

వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటిఐలో ఏర్పాటుచేసిన ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగరాజు పిలుపునిచ్చారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతకు శిక్షణతో పాటు ఉపాధి కల్పనా నిమిత్తం తంబళ్లపల్లె నియోజకవర్గంలో స్కిల్ హబ్ ఏర్పాటు జరుగుతుందన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పడే స్కిల్ హబ్ సెంటర్లో టైలరింగ్ కోసం ఆసక్తిగల మహిళలు 15 నుండి 45 ఏళ్ల వయసు లోబడిన వారు ఈనెల 8వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ చౌడయ్య 9618655759 ఫోన్ నెంబర్ను సంప్రదించాలన్నారు.

## అంధుల పాలిట లూయిస్ బ్రెయిలీ ఆరాధ్య దైవం



తంబళ్లపల్లె జనవరి 4 ప్రభాతవార్త ః

అంధ విద్యార్థులకు ఆరు చుక్కల లిపి కనుగొన్న లూయిస్ బ్రెయిలీ వారి పాలిట ఆరాధ్య దైవమని మండల విద్యాశాఖ అధికారి త్యాగరాజు కొనియాడారు. శనివారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంధ విద్యార్థులు లూయిస్ బ్రెయిలీ లిపి ద్వారా విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరి ఎంతోమంది ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. లూయిస్ బ్రెయిలీ కనుగొన్న లిపి నేడు అంద విద్యార్థులకు ఓ వరంలా నిలిచి ఆయన చరిత్ర పురుషుడుగా నిలిచారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 నాగ సుబ్బరాయుడు, హెడ్మాస్టర్ రెడ్డెప్పరెడ్డి, ఉపాధ్యాయులు కవితాబాయ్, వెంకట్ కుమార్, ఐఈఆర్‌టి అధ్యాపకులు రేఖ, శ్రావణి విద్యార్థులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డులు ఆకర్షణీయంగా ఉండాలి



తంబళ్లపల్లె జనవరి 4 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలం లోని చెత్త సేకరణ కేంద్రాలైన డంపింగ్ యార్డులు దుర్గంధం లేకుండా భవిష్యత్తులో సుందరీకరణగా తయారు చేయాలని ఈ ఓ ఆర్‌డి దిలీప్ కుమార్ నాయక్ సూచించారు. శనివారం ఆయన తంబళ్లపల్లె డంపింగ్ యార్డ్‌ను పరిశీలించి చెత్తసేకరణతోబాటు వర్మీ కంపోస్ట్ ఎరువు తయారీ, మొక్కల పెంపకంతో పాటు ఎప్పటికప్పుడు తడి, పొడి చెత్త విభజించి ఎరువు తయారు చేయాలన్నారు. మండలంలోని అన్ని డంపింగ్ యార్డులలో ఇదే విధంగా తయారు చేయడానికి చర్యలు చేపడతామన్నారు. తంబళ్లపల్లె లో మాంసపు విక్రయదారులు, దుకాణ దారులు వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేస్తే జరిమానా తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమాలపై పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది దృష్టి సారించాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, సిబ్బంది భాస్కర్, పద్మావతి ఉన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



రామాపురం: జనవరి 4 ప్రభాతవార్త

గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు చేపట్టిందని తహసీల్దార్ రామాంజనేయులు అన్నారు. మండలంలోని హాసనపురం లోశనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి భూ సమస్యలు ఉన్న పరిష్కరించుకోవడానికి ప్రజలు రెవిన్యూ సదస్సను వినియోగించుకోని పరిష్కరించుకోవాలన్నారు. భూమి కొలతలు తక్కువఉన్న ఆన్లైన్ సమస్యలు ఉన్న రిసర్వే లో భూమి తక్కువ చూపించిన వన్ బి అడంగల్ ఇతర సమస్యలున్న ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తామన్నారు. అనంతరం గ్రామ ప్రజలు తమ భూ సమస్యల పరిష్కారం కోసం అర్జులు అందజేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి నాగ సుబ్బారెడ్డి. సహదే వరెడ్డి. సురేంద్ర రెడ్డి. దేవదర్శన్ రెడ్డి. రవి కుమార్ రెడ్డి. రఘునాథరెడ్డి. శ్రీకాంత్ రెడ్డి. గంగిరెడ్డి. అన్నయ్య. సచివాలయ సిబ్బంది కార్యకర్తలు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య

మదనపల్లెక్రైం, జనవరి 4 ప్రభాతవార్త :



యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం మదనపల్లెలో చోటుచేసుకుంది. తాలుకా సిఐ కళావెంకటరమణ కథనం మేరకు వివరాలిలా వున్నాయి. పట్టణశివారలోని రంగారెడ్డికాలనీలో నివాసం వున్న మదన్‌మోహన్ కుమారుడు సోమశేఖర్ (25) పట్టణంలోని ఓ మెన్స్ బ్యూటీపార్లర్‌లో పనిచేస్తున్నాడు. శనివారం ఇంటి వద్ద వున్న సోమశేఖర్ ఫోన్‌లో మాట్లాడుకుంటూ ఇంట్లోకి వెళ్లి తలుపుగడియా పెట్టుకుని ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు గమనించే సమయానికే మృతి చెందాడు. తాలుకా సిఐ ఆదేశాల మేరకు ఎస్ఐ సంఘటనా స్థలంకు చేరుకుని మృతదేహంను శవపరీక్షల నిమత్తం ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. సోమశేఖర్ మృతికి గల కారణాలు తెలియరాలేదు.

## రోడ్డు నిర్మాణం పనులు చేపట్టకపోతే ఆందోళన నిర్వహిస్తాం

లక్కిరెడ్డిపల్లి ; జనవరి 04, ప్రభాతవార్త



రాయచోటి వేంపల్లి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టకపోతే ఆందోళన నిర్వహిస్తామని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు అన్నారు. శనివారం సిపిఐ బృందం మండల నాయకులు టీవీ సుదర్శన్ కే ఓబులేష్ యు జగదీష్ కే గణేష్ ఎం హరిలు గుంతలుగా మారిన రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2022 సంవత్సరం ఎస్ ఆర్ కే కన్స్ట్రక్షన్ వారు 240 కోట్లతో రాయచోటి వేంపల్లి వరకు రోడ్డు కాంట్రాక్ట్ వర్క్ తీసుకున్నారు కొంతమేర పనులు చేసి రాయచోటి నుండి లక్కిరెడ్డిపల్లి వరకు రోడ్ వర్క్ బ్రిడ్జిలు పూర్తి కాకుండా నిర్మాణ దశలోనే ఆపేశారు. అందువలన ప్రయాణికులు ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతూ రోజు వారీగా ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతూ ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు కావున రోడ్డు పనులు అసంపూర్తిగా మిగిలించిన ఎస్ ఆర్ కే కన్స్ట్రక్షన్ టెండర్లను బ్లాక్ లిస్టులో పెట్టి ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## గ్రామసభల ద్వారానే భూ సమస్యల పరిష్కారం

లక్కిరెడ్డిపల్లె ; జనవరి 04, ప్రభాతవార్త

మద్దిరేవుల గ్రామం ఈడిగపల్లె సచివాలయం నందు శనివారం జరిగిన గ్రామసభ నందు తాసిల్దార్ శ్రీనివాసులు పాల్గొని భూ సమస్యలు గ్రామ సభల ద్వారా, పరిష్కరించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించాడు. గత ప్రభుత్వంలో ఆన్లైన్ ఒకరి పేరుతో భూమి ఇంకొకరి పేరుతో పేరుతో ఉన్నాయి విస్తీర్ణంలో వ్యత్యాసం, భూమి కొలతల్లో తేడాలు, సర్వే నంబర్లు మార్పిడి అలాంటి సమస్యలన్నీ అర్జీల రూపంలో ఇక్కడ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము అన్నారు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి తహసిల్దార్ శ్రీనివాసులు మండల సర్వేయర్ మదన్మోహన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి సిరిబాబు రజనీష్‌రెడ్డి వేణు గ్రామ రెవెన్యూ అధికారి కృష్ణప్ప, గ్రామ సర్వేయర్ ఇషాక్, మహిళా పోలీస్ నందిని హార్టికల్చర్ అసిస్టెంట్ లావణ్య వీఆర్ఏ చక్రపాణి నాయకులు బాబుల్‌రెడ్డి, ఆంజనేయులు, వివేకానందరెడ్డి, రామరాజు, వెంకటరమణ, బాలకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, కట్టమీద ఆంజనేయులు, సుంకర వెంకటరమణ, జానకిడు నాగసాయి, గంటా సుదర్శన్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



లక్కిరెడ్డిపల్లె, జనవరి 04 ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ విద్యార్థులు మధ్యాహ్నభోజన పథకాన్ని సద్వినియోగం చేసేకోవాలని ఎంఈఓ 2 వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 4వ తేది నుంచి ప్రవేశపెట్టిన మధ్యాహ్నభోన పథకాలన్ని శనివారం స్థానిక ఏపిమోడల్ స్కూల్లో ప్రారంభించి ఇంటర్ విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టడడం వలన ఎంతోవ ఉంది పేదవిద్యార్థులు చదుకుంటారని, రాష్ట్ర ప్రభుత్వం ఒక బృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని, ఇక నుంచి ప్రతి పేద వాడు కళాశాలకు వెళ్లి చదువకుం టారని ఆయన అన్నారు మార్చి మొదటి వారం నుంచి ఇంటర్ పబ్లిక్ పరిక్షలు జరుగుతాయని కష్టపడి మంచి పలితాలు సాదించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రిన్స్పల్ రాజ్కుమార్. అధ్యాపకులు నాగయ్య, శ్రీనివాసులు, సుజాతవని, శ్రీకళ. నిత్యపూజయ్య, సుధాకర్. విజయ, విజయకుమారి, సుమియా,ప్రసాదు.సిఈర్పి రామ్మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశంషాపత్రం అందుకున్న సురేంద్రారెడ్డి

వీరబల్లి, జనవరి04, ప్రభాత వార్త:



వాక్ ఫర్ ఫ్రీడమ్, ఏ1, మూమెంట్ ఇండియా, గ్రామ జ్యోతి సొసైటీ ఆధ్వర్యంలో మదనపల్లి అక్షయ ఫంక్షన్ హాల్ నందు జాతీయ స్థాయిలో మానవ అక్రమ రవాణా అరికట్టడంపై కార్యక్రమాలు చేపట్టిన ఎన్జిఓ ప్రతినిధులకు శనివారం అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా మదనపల్లి జడ్జి అబ్రహం పాల్గొని ఎన్జివోలు చేపడుతున్న సేవా కార్యక్రమాల గురుంచి వివరించారు.అందులో భాగంగా విఆర్డియెస్ సంస్థ అధ్యక్షుడు సురేంద్రారెడ్డిని శాలువ, జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా సురేంద్రారెడ్డి మాట్లాడుతు మానవ అక్రమ రవాణాపై వచ్చే రోజుల్లో అనేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెలిశియా, అబ్రహం యుఆర్ఐ, సుభద్ర, మునిరత్నం, వెలుగు భాగ్య లక్ష్మి పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల చెకింగ్

వీరబల్లి, జనవరి 4, ప్రభాత వార్త:

మండలంలోని మట్లి ప్రధాన రహదారిలో శనివారం వాహనాల తనిఖీలు చేపట్టగా రామాపురం మండలం, రాచపల్లి గ్రామం ఎగువ ఉప్పరపల్లికి చెందిన చెందిన టేకూరి వెంకటేష్ మద్యం సేవించి వాహనం నడుపుతుండగా ఎస్సై మోహన్ నాయక్ అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వాహన రికార్డులను అలాగే లైసెన్సులు కలిగి ఉండాలని తెలిపారు ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే వారి పై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికే సదస్సులు



చిన్నమండెం డిసెంబర్ 4 ప్రభాతవార్త:

రెవెన్యూ పరంగా వున్న సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని ఆర్డీవో శ్రీనివాసులు పేర్కొన్నారు. అందులో భాగంగా శనివారం కొత్తపల్లి సచివాలయం లో రెవెన్యూ సదస్సు జరిగింది. సదస్సులో 216 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ నరసింహులు తెలిపారు.ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యలపై18 ,పింఛన్లు 59,హౌసింగ్63, రైస్ కార్డుల కొరకు 26, అదర్స్ 5.భూసమస్యలపై 18 దరకాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరకాస్తులను పరిశీలించి అర్హత కలిగిన వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ చంద్రానాయక్ వి ఆర్ ఓ నాగేశ్వర్రావు, సర్వేయర్ శ్యామల సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వరాలయానికి 2 లక్షల విరాళం.

చిట్వేలి, జనవరి 4, ప్రభాతవార్త:



స్థానిక శ్రీ శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి ఆలయానికి మాజీ ఐఆర్ఎస్ డిప్యూటీ కమిషనర్ రామతోటి కనకాద్రి,నిర్మలా కుమారుడు రాజేంద్రప్రసాద్, కోడలు గీత కుటుంబ సభ్యులు 2 లక్షల విరాళాన్ని శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. గతంలో కళ్యాణ మండపం గదుల నిర్మాణానికి మూడు లక్షల సహాయం అందిస్తానన్న తెలిపిన ప్రకారం, మొదటగా రెండు లక్షలు అందించారని ఆలయ పెద్దలు తెలిపారు. దాత కుటుంబానికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదాలు అందించారు. ఆలయ ఆర్గనైజర్ బొంతల నాగేశ్వరరావు, అర్చకులు పవన్‌శర్మలు పాల్గొన్నారు.

## గౌతమి మహిళా కళాశాలలో టెక్ ఫెస్ట్



ప్రొద్దుటూరు జనవరి 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని గౌతమ మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో సృజనోత్సవ్ 2క25 వన్డే నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోసిజం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రకాష్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఈఈఈ విభాగ అధిపతి కె మంజునాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలిటెక్నిక్ విద్యార్థిని విదానార్థుల్లోని సృజనాత్మకతనం, పరిశోధన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు పృజన టెక్ ఫెస్ట్స్‌ని నిర్వహిస్తున్నామన్నారు. ఇలాంటి టెక్‌ఫెస్టల కార్యక్రమాల వల్ల విద్యార్థినిల్లో నైపుణ్యం మరింత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ అంశాలలోని గెలుపొందిన విదానార్థులకు ప్రథమ మరియు ద్వితీయ బహుమతులకు నగదు ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు, రవీంద్రారెడ్డి, కో డైరెక్టర్ శైలూష, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ, వివిధ విభాగ అధిపతులు మహమ్మద్ జాబిర్, అలి, కోటేశ్వర రావు, విజయమ్మ మరియు అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## డీఆర్పీ పోస్టుకు ధరఖాస్తులు చేసుకోండి

వీరపునాయునిపల్లి, జనవరి 4, ప్రభాతవార్త :

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ గ్రౌండింగ్ చేయుట కొరకు మండలానికి ఒక డిఆర్పిని ఎంపిక చేయనున్నట్లు ఏపీవో భాగ్యమ్మ తెలిపాడు. డిగ్రీ పూర్తి చేసుకుని, కంప్యూటరు పరిజ్ఞానం ఉన్న అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు వీరపునాయుని పల్లి మండలం లోని వెలుగు కార్యాలయం నందు ఈ నెల 5వ తేదీ లోగా రిజిస్టర్ చేసుకోవాలని ఆమె కోరారు.

## పదోన్నతి పై వెళ్లిన డీఎంహెచ్వో కు సన్మానం

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త :



జమ్మలమడుగు డివిజన్‌లో డిప్యూటీ డీఎంహెచ్వోగా పనిచేస్తున్న డాక్టర్ శాంతి కళ పదోన్నతి ద్వారా కర్నూల్‌కు బదిలీ అయిన సందర్భంగా అన్ని పీహెచ్సిల వైద్యులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ నాకూ అందరు బాగా సహకరించడం వలన డివిజన్‌కు మంచి పేరు వచ్చిందని, అందరు ఇలాగే ప్రజలకు సేవలు అందిస్తూ ఉండాలని సూచించారు. ప్రొద్దుటూరు ఎన్జీవో ప్రెసిడెంట్ రఘురామిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ముందు వరుసలో ఉన్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ కర్నూల్ డిఎంహెచ్వోగా ప్రమోషన్ మీద వెళ్లినందుకు శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి ఇన్చార్జ్ డీఎంహెచ్వో డాక్టర్ శివ ప్రసాద్‌రెడ్డి, వైద్యులు ఇలియారాని, సుజాత, శివరాం, మెడికల్ ఆఫీసర్‌లు, ప్రొద్దుటూరు ఎన్జీవో అధ్యక్ష, కార్యదర్శులు, మాజీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శోభారాణి, తేజ, కార్యవర్గం ఘనంగా సన్మానించారు.

## మధ్యాహ్న భోజన పథకం కల్పించడం అభినందనీయం

వీరబల్లి, జనవరి04, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని తాసిల్దారు శ్రావణి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు శనివారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తసిల్దారు శ్రావణి, ఎంఈఓ కృష్ణయ్య వీరబల్లి మండల తెలుగుదేశం నాయకులు భాను గోపాల్ రాజు, రెడ్డప్ప రెడ్డి, సర్పంచ్ నాగార్జునచారి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల తసిల్దార్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు చాలా మంచి పథకం అని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని తల్లిదండ్రులకు శ్రమ తగ్గించాలని కళాశాలకు సమయానికి చేరుకోవాలని దీని వలన కళాశాల హాజరు శాతం పెరుగుతుందని ఆశించిన ఫలితాలు కూడా వస్తాయని తెలియజేయడం జరిగింది. అనంతరం టిడిపి మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కళాశాల పరంగా ఏవైనా సదుపాయాలు అవసరమైన ప్రభుత్వం నుంచి నిధులు సమీకరించి పరిష్కారం చేస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు భాస్కర్, చంద్రశేఖర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, మండల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు

## సమస్యలు పరిస్కారానికే రెవిన్యూ సదస్సులు



సుండుపల్లి, జనవరి04,ప్రభాతవార్త:

రైతుల భూ సమస్యలు పరిష్కారం కోసమే రెవిన్యూ సదస్సును ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కుంటలముందరలో జరిగిన రెవిన్యూ సదస్సులో స్పెషల్ ఆఫీసర్ జయరాముడు పేర్కొన్నారు. ప్రభుత్వం వారి ఆదేశాలు ప్రకారం గ్రామంలో రెవిన్యూ సదస్సు నిర్వహించామన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సదస్సులో రైతుల భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతు లు సద్వినియోగం చేసు కోవాలన్నారు అనంతరం తాసిల్దార్ దైవాదీనం మాట్లాడుతూ సదస్సులో 51 అర్జీలు వచ్చాయని భూమి పాస్ పుస్తకాల మొటేషన్ కోసం డీకేటి భూముల ఆన్లైన్ బాగా పరిష్కారాలు పలు భూ సమస్యలపై దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జయరాముడు, తహసీల్దార్ దైవాదీనం సర్వేయర్ వెంకటసుబ్బయ్య సబ్ రిజిస్టర్ ఆఫీస్ నుంచి సాయికుమార్,వీఆర ఓ కొండయ్య మండల తెలుగుదేశం నాయకుడు యర్రంరెడ్డి సంబంధిత శాఖల అధికారులు విలేజ్ సర్వేయర్ పలువురు అధికారులు రైతులు పాల్గొన్నారు.

## మేకల వెంకటరమణ కుటుంబాన్ని ఆదుకుంటాం



గాలివీడు, జనవరి 4(ప్రభాతవార్త):

ప్రమాదవశాత్తూ కిందపడి మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మేకల వెంకటరమణ అలియాస్ కొర్లకుంట వెంకటరమణ(31) కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరులు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సీసీ పల్లె పంచాయతీ ఎర్రదొడ్డిపల్లికు చెందిన మేకల వెంకటరమణ అలియాస్ కొర్లకుంట వెంకటరమణ వుక్రవారం తన ఇంటి దగ్గర ప్రమాదవశాత్తూ కిందపడి మరణించాడు. ఈ విషయాన్ని తెలుసుకున మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి శనివారం ఎర్రదొడ్డిపల్లికు చేరుకుని మృతుడు వెంకటరమణ మృతదేహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుడు వెంకటరమణ మృతి పార్టీకి తీరని లేటు అన్నారు. అనంతరం అతని అంత్యక్రియలకు రూ.15 వేలు ఆర్థికసహాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పందికుంట రెడ్డప్పరెడ్డి పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనపథకం ప్రారంభం



గుర్రంకొండ, జనవరి 4, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు శనివారం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. జూనియర్ కళాశాల విద్యార్థులు సుమారు 230 మంది చదువుతున్నారు. శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనపథకముతో ప్రారంభించడం జరిగింది. విద్యార్థులకు కళాశాలలో మధ్యాహ్న భోజన పథకముతో అందరికి మంచి విద్యను అభ్యసించడం జరుగుతుందని అధ్యాపకులు అన్నారు. సుదూరము నుండి వచ్చే విద్యార్థులకు చాలా వరకూ సమయం ఆదా అవుతుందనిఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాయిని అమరేంద్రకుమార్, ఎమ్ఇఒ సుబ్రమణ్యం, జెడ్‌పిహైస్కూల్ ప్రధానోపాధ్యాయులుఅహ్మద్‌భాషా, అధ్యాపకులు యమ్‌డి. జమీర్‌ఖాన్, జాఖీర్, చెంగారెడ్డి, రోజారాణి, రమాదేవి, భారతి విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపి జిల్లా అధికార ప్రతినిధిగా విశ్వనాథరెడ్డి

రాజంపేట అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త



రాజంపేటకు చెందిన పాపినేని విశ్వనాథరెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ఉత్తర్వులు జారీ చేశారు. తనను జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినందుకు విశ్వనాథ్‌రెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వైసీపి అభివృద్ధి కోసం చిత్తశుద్దితో పని చేస్తానని ఈ సందర్భంగా విశ్వనాథ రెడ్డి పేర్కొన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే

మైదుకూరు, జనవరి 04, ప్రభాతవార్త:

రాష్ట్రంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభోత్స వంలో శనివారం మైదుకూరు ఉర్దూ జూనియర్ కళాశాలలో నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. కార్యక్రమానికి కడప జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళాశాలలో మధ్యాహ్న భోజన పథకంలో బడుగు బలహీన వర్గాల చదువుతున్న పిల్లల అందరికీ న్యూట్రిషియన్ ఫుడ్‌ను సోమవారం నుండి శనివారం వరకు మెనూ ఆధారంగా ప్రతి విద్యార్థికి పోషకాహార ఆహారం అందించడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రులు నారా లోకేష్, రాష్ట్ర ప్రజల కోసం ఆలోచిస్తూ భవిష్యత్తులో విద్యార్థులు దేశానికి రాష్ట్రానికి పట్టణానికి గ్రామాలలో రాబోయే తరానికి సహాయపడే వారికి మంచి భోజనం సదుపాయాలు అందించినప్పుడు చాలా చక్కగా చదువులో వృద్ధి సాధిస్తూ మన దేశానికి ప్రపంచ పటంలో పెట్టడానికి కృషి చేస్తారని ఆశతోటి మధ్యాహ్నం భోజనం ప్రారంభించడం జరిగిందన్నారు. ఆహార పట్టిక వారంలో



మెనూ ఏర్పాటును కలెక్టర్ విద్యార్థులకు చదివి వినిపించడం జరిగింది. ఉర్దూ కాలేజీలో తొందర్లోనే కిచెన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అంతేకాకుండా ఉర్దూ కళాశాల యందు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల సంఖ్య పెంచడానికి సహకరించాలని కోరారు. అనంతరం ఉర్దూ కళాశాల విద్యార్థులకు కలెక్టర్, ఎమ్మెల్యే, భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఆర్డీవో, మైదుకూరు ఎమ్మార్వో, మున్సిపాలిటీ కమిషనర్, ఉర్దూ కళాశాల సిబ్బంది, తెలుగుదేశం నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే లోకేష్ లక్ష్యం

### టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు

రాజంపేట అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించి ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్‌రాజు అన్నారు. జూనియర్ కళాశాలలలో విద్యను కార్పొరేటర్ స్థాయికి తీర్చిదిద్దడంలో భాగంగానే డొక్కా సీతమ్మ పేరుతో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా లోకేష్ ప్రారంభించారని పేర్కొన్నారు. శనివారం రాజంపేట ఉర్దూ జూనియర్ కళాశాల లో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక మంచి ఆలోచన విధానం కలిగినటువంటి వ్యక్తి ఆంధ్ర రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిగా రావడం ప్రజలు చేసుకున్న అదృష్టమని కొనియాడారు. పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తూ నారా లోకేష్ బాబు చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం పేద విద్యార్థులకు ఒక వరమన్నారు. భోజనంతోపాటు పౌష్టిక ఆహారాన్ని కూడా అందిస్తున్నారని ఈసందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వం కార్పొరేట్ స్థాయికి తీసిపోకుండా ఉండే అత్యుత్తమైన బోధనా విధానాన్ని ప్రవేశపెట్టిందని విద్యార్థులు కూడా బాగా చదువుకొని రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థినులకు స్వయంగా భోజనం వడ్డించి విద్యార్థులతో కలి



సి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ లవకుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపల్ బాషా,ఉర్దూ స్కూల్ హెడ్మాస్టర్,ఉర్దూ స్కూల్ కమిటీ చైర్మన్ అబ్దుల్ వాహీద్,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ ప్రధాన కార్యదర్శి అబూబకర్, యువ నాయకులు మల్లెల సురేంద్ర యాదవ్,రాష్ట్ర మాజీ డైరెక్టర్ గుల్జార్ భాష, మండల ఉపాధ్యక్షులు సతీష్ రాజు,మాజీ మండల అధ్యక్షులు కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్కే కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేసే ప్రభుత్వం మాది



పెండ్లిమర్రి, జనవరి 4, ప్రభాతవార్త:

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కె.ఇందిర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్తులతో కలిసి భోగిమంటలు వేసి వారితో పాటు ఆట పాటల్లో పాల్గొని సరదాగా నృత్యం చేసి చూపరులను కనువిందు చేయడం విశేషం. అలాగే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల రెవెన్యూ అధికారి అనురాధ, మండల అభివృద్ధి అధికారి జగన్‌మోహన్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్, కళాశాల ప్రిన్సిపల్ ఇందిర, మండల కన్వీనర్ ఎస్‌పీజీఆర్, కొత్తూరు కిశోర్‌రెడ్డి, తుమ్మలూరు ఈశ్వర్‌రెడ్డి, నందిమండలం శ్రీనివాసులురెడ్డి, పొలతల మాజీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, తెదేపా గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద సూక్తి- చైతన్య స్పూర్తి




బద్వేలు , జనవరి4, ప్రభాతవార్త :

స్వామి వివేకానంద సూక్తి యువతకు చైతన్య స్పూర్తి అని కడప రామకృష్ణ మిషన్ స్వామి అనుపమానంద జీ మహారాజ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని శ్రీ రాచపూడి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో యువ జాగృతి వివేకానందుని పిలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనుపమానంద మహరాజ్ మాట్లాడుతూ వివేకానందుడు చేసిన అనేక ప్రభోదాలు ప్రపంచ దేశాలలో భారతదేశానికి ఒక ప్రత్యేక స్థానం సాధించి పెట్టాయనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఆయన అడుగు జాడలలో నడుస్తూ యువత తమ గమ్యం చేరేవరకు విశ్రమించరాదన్నారు. బలమే జీవితం.. బలహీతే మరణం అని అనుప కండరాలు, ఉక్కురాలు , వజ్రసంకల్పం గల యువతే దేశానికి వెన్నెముకలని ఆయన సూచించారు. మనమంత సత్కార్యాలు సాదించడానికే ఈ భూమిపైకి వచ్చామనే విషయాన్ని గుర్తెరిగి ధైర్యంగా బాధ్యతలను మీ భుజస్కందాలపై వేసుకోవాలన్నారు. అనంతరం వివేకానందుని జీవిత చరిత్రను ఆయన జీవితంలో ఎదుర్కొన్న ఒడిదుడులను స్పూర్తినిచ్చేలా విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి రాచపూడి వెంకట సాయిక్రిష్ణ, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, రామకృష్ణమఠం బద్వేలు విభాగం అమరేంద్రనాద్, అంకయ్య, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సు

మదనపల్లె, జనవరి 4 ప్రభాతవార్త :

గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల ధ్యేయమని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం రూరల్ మండలంలోని పొన్నూటిపాలెం పంచాయితీ సచివాలయం నందు ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో భూముల రీసర్వే పేరుతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. భూ సర్వేలో ఎలాంటి అవకతవకలు జరిగినా, డికేటి, ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి రెవెన్యూ సదస్సుల్లో అర్జీలు ఇస్తే గడువులోపు పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. భూసమస్యలతో రైతులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రెవెన్యూ సదస్సులను ప్రవేశపెట్టారన్నారు. ప్రతి భూయజమాని ఎలాంటి ఇబ్బంది ఉన్నా రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు కూడా రైతులు ఇచ్చిన అర్జీలను సకాలంలో పరిశీలించి సమస్యను పరిష్కరించాలన్నారు. విధుల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి అమరనాథ్‌రెడ్డి, తహశీల్దార్ ఖాజాబీ, విఆర్ఓ నారాయణ, టిడిపి నాయకులు, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## మంత్రిని కలిసిన టిడిపి నాయకులు

కురబలకోట, జనవరి 4 ప్రభాతవార్త :

రాష్ట్ర రవాణాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి కురబలకోట మండలం టిడిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. ఆయన శనివారం తంబళ్ళపల్లె నియోజకవర్గ పర్యటనకు మంత్రి విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రికి ఘనస్వాగతం పలికారు. తంబళ్ళపల్లె టిడిపి ఇన్‌చార్జ్ దాసరపల్లె జయచంద్రారెడ్డి, కోకన్వీనర్ సీడ్ మల్లికార్జుననాయుడు, కురబలకోట మండల కన్వీనర్ వైజి.సురేంద్రయాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మచెట్లపల్లె సూరి తదితరులు పాల్గొన్నారు.



## విశ్రాంతి ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించాలి

కడప కార్పొరేషన్, జనవరి 4 ప్రభాతవార్త:

సంక్రాంతి కానుకగా విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులకు డి ఎ, అరియర్స్ తో పాటుగా అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ సదుపాయం త్వరితగతన కల్పించి విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులను ఆదుకోవాలని ఆంధ్ర పెన్షన్స్ పార్టీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ మునయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం కడప నాగరాజు పేటలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు నెలల క్రితం జరిగిన సాధారణ ఎన్నికలలో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ విజయానికి తమ పార్టీ ఎంతగానో కృషి చేసింది అన్నారు. రాష్ట్ర ఎన్జీవో సంఘము నూతన రాష్ట్ర కార్యదర్శిగా విద్యాసాగర్ ఏకగ్రీవంగా ఎంపిక కావడం హర్ష వెలిబుచ్చారు. కార్యక్రమంలో ఆంధ్ర పెన్షన్స్ పార్టీ జిల్లానాయకులు నాగయ్య, శ్రీనివాసులు, శంకరయ్య పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తం

బద్వేలు రూరల్, జనవరి 4 ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తం గా ఉంటుందని ఎంఈఓ తెలిపారు. శనివారం బద్వేలు లోని బాలుర ఉన్నత పాఠశాలలో చదివే ఇంటర్మీడియట్ విద్యార్థినిలకు అమలు చేసిన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల ఆకలిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమం చేపట్టడం ఎంతో స్పూర్తిదాయకమని దీని వల్ల విద్యార్థులకు సమయం ఆదా అవుతుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఈ పథకం వల్ల కడుపునిండా మంచి భోజనం దొరుకుతుందని ఎంఈఓ సంతృప్తి వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కరీముల్లా, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య , గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఓబయ్య , తెలుగు పండితులు ఎలిజబెత్ రాణి, రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో వైబవంగా విశేష పూజలు

బద్వేలు అర్బన్ , జనవరి4, ప్రభాతవార్త :

పట్టణంలోని అమ్మవారిశాల వీదిలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని ఆలయ కమిటి అధ్యక్షులు పేర్ల జనార్ధనరావు, సెక్రటరీ బచ్చు నాగేశ్వరరావు, గౌరవాధ్యక్షులు కొండపల్లి సుబ్బారావుతోపాటు పలువురు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించడం జరిగింది. కోదండ రామస్వామికి ధనుర్మాసం ప్రీతికరం కావడంతో ప్రతిరోజూ ఆలయంలో విష్ణు సహస్రనామంతో పాటు పలు రకాల పూజలు నిర్వహించారు. పూజలలో పట్టనంలోని పలువురు స్వామివారిని దర్శించుకని కాయకర్పూరం అందించి తమ భక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో అమ్మవారిశాల కమిటి సెక్రటరీ కొలిశెట్టి నాగరాజుతో పాటు పలువురు మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.



## రోడ్డుపై గుంతలు.. అవస్థల్లో ప్రయాణికులు

వాల్మీకిపురం, డిసెంబర్ 04 ప్రభాతవార్త:

పట్టణం తిరుపతి రోడ్డులోని పెట్రోల్ బంక్ వద్ద ఉన్న జాతీయ రహదారిపై గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. దీనికి తోడుగా నీరు ఇష్టానుసారంగా వదిలేస్తుండడంతో నీరు రోడ్డుపై ఉన్న గుంతల్లోకి చేరడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. ఇటీవల జాతీయ రహదారిపై అధికారులు రోడ్లుపై ఉన్న గుంతలకు తూతూమంత్రంగా మట్టిని వేసి మమా అనిపించారు. అవి రెండు రోజులు కూడా ఉండకుండా మళ్లీ గుంతలు ఏర్పడ్డాయని, సంబంధిత అధికారులు స్పందించి గుంతలను పూడ్చి, నీరు రోడ్డుపై ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.



## వైసిపి వైయస్సార్ జిల్లా ఉపాధ్యక్షులుగా పోరెడ్డి నరసింహారెడ్డి

ప్రొద్దుటూరు జనవరి 4 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన రాష్ట్ర వైసీపీ అదనపు కార్యదర్శిగా ఎన్నో సేవలు అందించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన పోరెడ్డి నరసింహారెడ్డిని వైయస్సార్ జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులుగా అధిష్టానం నియమించింది. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కి అత్యంత సన్నిహితులుగా ఉంటూ నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పోరెడ్డి నరసింహారెడ్డి కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో ప్రాధాన్యత కల్పించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో ప్రొద్దుటూరు నేతకు ప్రాధాన్య కల్పించారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా సీనియర్ నేత పోరెడ్డి నరసింహా రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర పార్టీ జాబితా విడుదల చేసింది. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రత్యేక అదనపు కార్యదర్శిగా, నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ నియోజవర్గము పార్టీ ఎన్నికల పరిశీలకులుగా పోరెడ్డి పార్టీ కోసం కృషి చేశారు ప్రొద్దుటూరు వైసీపీలో కీలక భూమిక పోషించిన పోరెడ్డికి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడం పై పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు రాష్ట్ర సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిలకు సహకరించిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి, వైయస్సార్ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో వైఎస్ఆర్ జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## కీపర్‌గా ఎంపికైన విఎస్ఎన్ సిద్ధార్థ స్కూల్ విద్యార్థి

పీలేరు జనవరి 04 ప్రభాతవార్త ః

ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టుకు వికెట్ కీపర్‌గా పీలేరు విఎస్ఎన్ సిద్ధార్థ స్కూల్ విద్యార్థి కె. హేమంత్ కుమార్ ఎంపికయ్యాడు. చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ శుక్రవారం నియోజకవర్గం పరిధిలోని వాల్మీకిపురం వి.ఎ స్.సి.ఎస్ క్రీడా మైదానంలో అండర్ 12 జట్టు కోసం క్రీడాకారుల ఎంపిక



చేసింది. ఈ సందర్భంగా విఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత్రి వడ్లమూడి మాధవి శనివారం మీడియాకు వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ విద్యాసంస్థలో 7వ తరగతి చదువుతున్న కె. హేమంత్ కుమార్ రెడ్డి క్రికెట్ జట్టు ఎంపికలో తన ప్రతిభ చాటాడని అన్నారు. ఇందుకు పీలేరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రికెట్ కోచ్ నాగరాజ తగిన శిక్షణ ఇచ్చి ప్రోత్సహించారన్నారు. ప్రత్యేకంగా సిడిసిఏ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్, కోచ్ సునీల్, సిడిసిఏ సభ్యులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. క్రికెట్ జట్టుకు ఎంపికైన హేమంత్ కుమార్‌ను స్కూల్ యాజమాన్యంతో పాటు అతని తల్లిదండ్రులు కూడా అభినందించారు.

## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పూజలు





గోపవరం, జనవరి 4 ప్రభాత వార్త

మండలంలోని వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం నందు పుష్య మాసం ఆరంభంతో మొదటి శనివారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజ అలంకారం నిర్వహించడం జరిగినది,,తదుపరి ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ శుక్రవారం రోజున ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం,వైకుంఠ ద్వార దర్శనం కలదన్నారు. కావున ప్రతి ఒక్కరు సకుటుంబ సమేతంగా స్వామివారి కళ్యాణం, వైకుంఠ ద్వార దర్శనంలో పాల్గొని స్వామివారి సంపూర్ణ ఆశీర్వచనం పొంది,స్వామి వారి కళ్యాణ ముత్యాల తలంబ్రాలు స్వీకరించగలరని తెలిపారు. తదుపరి శనివారం రోజున స్వామి వారి మూలవిరాట్ కి పంచలోహ తొడుగు (కవచం) ను అమర్చనున్నట్లు తెలియజేశారు, తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది .అన్నదాన కార్యక్రమం కు సహకరించిన వారు అట్లూరు గ్రామానికి చెందిన పర్వతి. మదుసుదన్ రెడ్డి , సుశీల లు సహకరించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన అమలు కూటమి ప్రభుత్వ ఘనత




వేంపల్లి, జనవరి 4, ప్రభాతవార్త :

ఇంటర్ విద్యలో మధ్యాహ్న భోజన అమలు కూటమి ప్రభుత్వ ఘనత అని పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి అన్నారు. శనివారం వేంపల్లి లోని ఉర్దూ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రారంభించారు. శనివారం ఆ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు స్వయంగా ఆయన భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, వీటిపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఇంటర్ విద్యార్థుల్లో డ్రాపౌట్ తగ్గించాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తుందన్నారు. పరిక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ఆర్జేడీ రవి, ఎమ్ఎస్ఓ అర్జున్ రావు, ఎంపిడిఓ కుళాయమ్మ, సిఐ సురేష్ రెడ్డి, నేతలు జీవి రమణ, జయచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, క్రిష్టారెడ్డి, పోతిరెడ్డి శివ, భాను కిరణ్, జనసేన సీనియర్ నేత రవి అధ్యాపకులు భాస్కర్ షరీఫ్ ఫైరోజ్ ఖాన్. బాబాఫకూరుద్దీన్ ఖాళీలుల్లాహ్. బాషా ఇర్ఫాన్ షఫీల్లాహ్ పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో సమస్యలు పరిష్కారం

బద్వేలు , జనవరి4, ప్రభాతవార్త :

రెవెన్యూ సమస్యల ద్వారా ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కారమవుతాయని, బద్వేలు తహశీల్దారు ఉదయభాస్కర్‌రాజు పేర్కొన్నారు. శనివారం బద్వేలు మండలంలోని గుంతపల్లెలో రెవెన్యూ



సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ఈ సదస్సుల ద్వారా అనేకమంది ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాలు ఇచ్చారు. వీటన్నింటిని అధ్యయనం చేసి త్వరగా పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. చాలా రోజులుగా పేరుకుపోయిన సమస్యలను ప్రజలు తెలియజేశారని, వాటన్నింటిని పరిష్కరించేందుకు కొంత సమయం పడుతుందన్నారు.ఈ రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశ్యం సమస్యలను ప్రజలకు తెలియజేసిన వెంటనే వాటికి పరిష్కారం చూపాలని ఉండడం వలన క్రిందిస్థాయి అధికారుల నుంచి ఇచ్చిన అర్జీలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి వీలైనంత త్వరగా వారికి పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు.ఈ రోజు అనేకమంది వారి సమస్యల పరిష్కారం కొరకు అర్జీలు సమర్పించారన్నారు.

# విద్యార్థుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



మదనపల్లెక్రైం, జనవరి 4 ప్రభాతవార్త :

విద్యార్థుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. శనివారం మదనపల్లె ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించిన ఘనత విద్యాశాఖమంత్రి, యువనాయకుడు నారా లోకేష్‌కే దక్కుతుందన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు, మంచి ఆరోగ్యం కల్పించాలనే సంకల్పంతో మధ్యాహ్నభోజన పథకంను మార్పు చేసి, ఇంటర్ విద్యార్థులకు కూడా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. గత ప్రభుత్వం విద్యావ్యవస్థ పట్ల నిర్లక్ష్యం చేసి భ్రష్టు పట్టించారని విమర్శించారు. విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు నారాలోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ముందుకు సాగుతున్నారన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంను ప్రారంభించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి, ఎంఈఓలు ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి



ప్రొద్దుటూరు జనవరి 4 ప్రభాతవార్త

డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ కళాశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సూచించారు శనివారం స్థానిక ఒకటవ పట్టణ పరిధిలోని ఉర్దూ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం శుభ పరిణామం అన్నారు 2014లో తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2019 వరకు ఈ పథకాన్ని అమలు చేశారని 2019లో వచ్చిన వైసీపీ ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేసిందని తెలిపారు 2024లో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంచి సంకల్పంతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆరోగ్యకరమైన భోజన పథకం ప్రారంభించడం సంతోషకరమన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జూనియర్ కళాశాలల విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు అనంతరం ఉర్దూ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఆయన భోజనాన్ని వడ్డించారు ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు ఏసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు ద్వార్యల గురువి రెడ్డి కౌన్సిలర్లు వైయస్ మహమ్మద్ గౌస్ కమల్ భాష అనిల్ టిడిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు అమీర్ భాష మండల విద్యాశాఖ అధికారులు సావిత్రమ్మ శోభారాణి కళాశాల ప్రిన్సిపల్ ఏవి రమణారెడ్డి మరియు టిడిపి నాయకులు బేపారిఫ్ వ్యాపారి గౌస్ మున్నా కలందర్ జాఫర్ జూనియర్ కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వలింగ సంపర్క జంటలకు జాయింట్ బ్యాంక్ అకౌంట్

**(నామినీగా సహ భాగస్వామి: సుప్రీం కోర్టు సూచనతో కేంద్ర ఆర్థిక శాఖ నోటిఫికేషన్!)**

బద్వేలు లీగల్, జనవరి 04 ప్రభాతవార్త :

స్వలింగ సంపర్కుల కమ్యూనిటీ (లెస్బియన్, గే, బైసెక్సువల్ అండ్ ట్రాన్స్ జండర్ అండ్ క్వీర్) చెందినవారు బ్యాంక్‌లో జాయింట్ అకౌంట్ ప్రారంభించడానికి ఇకపై ఏలాంటి ఆంక్షలు ఉండబోవని, అలాంటి ఖాతాదారు మరణించిన సందర్భంలో నామినీగా సహ భాగస్వామి పేరు చేర్చడానికి కూడా ఏలాంటి ఆంక్షలు ఉండవని సుప్రీం కోర్టు సూచనల మేరకు కేంద్ర మంత్రిత్వ శాఖ ఇటీవలే ఈ విషయాన్ని స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి కేంద్ర మంత్రిత్వ ఆర్థిక వ్యవహారాల శాఖ ఇటీవలే ఓ నోటిఫికేషన్ కూడా వెలువరించిందని భారత రిజర్వ్ బ్యాంక్ 2024వ సంవత్సరం ఆగష్టు 21న షెడ్యూల్ బ్యాంకులకు వివరణ పంపింది. వివాహ హక్కు అనేది ప్రాథమిక హక్కు లేదా అమలు చేయదగ్గ హక్కు కానీ కాదని, అందువల్ల ఎల్‌జిబిటి కమ్యూనిటీ వారు ప్రత్యేక వివాహ చట్టం-1956 క్రింద వివాహ హక్కు ప్రాథమిక హక్కు అని, కానీ లేదా చట్టబద్ధమైన హక్కు అని గానీ చెప్పలేరని సుప్రీం కోర్టు ఇటీవల ఓ కేసులో తీర్పును వెలువరించింది. (సుప్రియో అలియాస్ సుప్రియా చక్రవర్తి మరియు ఇతరులు ఎదిరి యూనియన్ ఆఫ్ ఇండియా) కేసులో 2023వ సంవత్సరం అక్టోబరు 17వ తేదీన భారత అత్యున్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పును వెలువరించింది. ఇలాంటి వారి సామాజిక, ఆర్థిక హక్కులు ఇతర అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని, వారి సమస్యలను ఆ కమిటీ పరిష్కరించాలని అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ అధ్యక్షతలోని ఐదుగురు జడ్జీల సుప్రీం కోర్టు ధర్మాసనం తన తీర్పులో సూచించింది. జస్టిస్ సంజయ్ కిసన్, జస్టిస్ ఎస్.రవీంద్ర భట్, జస్టిస్ హిమాకోహ్లీ, జస్టిస్ పి.ఎస్.నరసింహా ఈ ధర్మాసనంలో సభ్యులుగా ఉన్నారు. యూనియన్లు ఏర్పాటు చేసుకోవడానికి ఎల్‌జిబిటి కమ్యూనిటీ వారికి ప్రాథమిక హక్కు ఉందని కూడా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ ఈ తీర్పులో విశదీకరించారు. రేషన్ కార్డు, ఇతర ప్రయోజనాలకు ఒకే కుటుంబంలోని వ్యక్తిగా ఎల్‌జిబిటి కమ్యూనిటీలోని భాగస్వామిని పరిగణించాలని, జాయింట్ అకౌంట్ సదుపాయం కూడా కల్పించే అంశాన్ని పరిశీలించాలని కూడా ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు.

## తిప్పాయపల్లె రెవెన్యూ సదస్సులో సబ్ కలెక్టర్

పుల్లంపేట: జనవరి 4 (ప్రభాతవార్త)

మండలం తిప్పాయ పల్లె గ్రామరెవెన్యూ సదస్సును తాసిల్దార్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించడం జరిగిందని రెవెన్యూఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు రాజంపేట సబ్ కలెక్టర్ హాజరవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో మొత్తం 91 దరఖాస్తులు ఆయన తెలిపారు సంబంధించి 73 రేషన్ కార్డులకు సంబంధించిన నాలుగు దేవాదాయ శాఖ నుంచి 3 హౌసింగ్ నుంచి ఒకటి ఎంపీడీవోకు సంబంధించిన ఒకటి సర్వేది సంబంధించి తొమ్మిది దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు ఈ సదస్సులో ఆ గ్రామపంచాయతీ సర్పంచ్ తో పాటు మండల సర్వే శ్రీరాములు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు అని ఆయన వివరించారు.

